

నేటి దినపత్రిక
# సూర్య
అన్నమయ్య
www.suryaa.com
శుక్రవారం 10 అక్టోబర్ 2025
పేజీలు 8

# వైసీపీ కోసం టీడీపీలో



- నేటికి నిరంతరం వైసిపి కోసమే
- టిడిపి బలహీన పరచడమే లక్ష్యం
- ఒక్కతాటి పైకి వచ్చే సమయాలలో అవాంతరాలు
- కావాలనే క్యాడర్‌ను పక్క దారి పట్టించేలా వ్యవహారాలు,,
- టిడిపి ముసుగులో వైసీపీకి సహకారం అందించడమే వీరి పని
- రాజంపేట నియోజకవర్గంలో నయా నాటకాలు

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** యుద్దాలలో రాజకీయాలలో ప్రత్యర్థుల తో పోరాడడం కంటే ప్రత్యర్థుల్లో మన వాళ్ళని ఉంచి అవసరం ఉన్నప్పుడు బాహుబలిలో కట్టప్ప లాగా ఎలా కావా లంటే అలా వెన్నుపోటు పొడిచే అవకా శాలు బాగా నేర్చుకున్న రాజకీయ పార్టీ ప్రస్తుతం అదే విధానాన్ని అవ లంబి స్తున్నాయని తెలుగు తమ్ముళ్లు చర్చిం చుకుంటున్నారు. ప్రస్తుతం తంబళ్ల పల్లి నియోజకవర్గంలో జరిగిన నకిలీ మద్యం కేసులో కోవర్టుల బండారం మరోసారి బయటపడిందని పలువురు టిడిపి నాయకులు బహిరంగంగా వ్యాఖ్యా నిస్తున్నారు. ఎందుకు ప్రధాన

మిగతా 2లో

అన్నమయ్య జిల్లాలో 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు, తర్వాత టీడీపీలో చేరిన నాయకులు చాలామంది వైఎస్సార్సీపీ కోసమే పని చేస్తున్నారు. అలా చేయడం కోసమే పార్టీలో చేరారనే వాదన కూడా తెలుగు తమ్ముళ్లు బహిరంగంగానే వ్యాఖ్యలు చేస్తున్నారు.ఇటీవల చోటు చేసుకుంటున్న సంఘటనలు చూస్తుంటే కావాలనే టిడిపి నీ బలహీన పరిచేలా వ్యవహారాలు నడుస్తున్నట్లు స్పష్టంగా అర్థం అవుతుందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలం వరకు బుసలు కొట్టిన కొన్ని పాములు తప్పుకున్న వెంటనే ఇప్పుడు వారి స్థానంలో ఎన్ని రోజులు సేద తీరిన మరికొన్ని ఏలకపాములు బుసలు కొట్టడం చూస్తుంటే పథకం ప్రకారమే టీడీపీ పై వైసిపి కోవర్ట్ ఆపరేషన్ జరుగుతోందని పలువురు నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్ని కుట్రలు పన్నినా
# తిప్పి కొడతాం



- వైసీపీ వి దిగజారుడు రాజకీయాలు
- కులాల మధ్య చిచ్చుపెట్టీ చలి కాచుకోవాలి అనుకుంటున్నారా?
- వైసిపికి రాజ్యాంగం అంటే గౌరవం లేదు
- రాజ్యాంగ నిర్మాత పై ప్రేమ లేదు
- అంబేద్కర్‌ని కూడా తమ స్వార్థం కోసం దహనం చేస్తున్నారు
- ఓట్ల కోసం దేనికైనా దిగజారే తత్వం వైసీపీ నాయకులది
- ఇలాగే వ్యవహరిస్తే భవిష్యత్తులో పార్టీ నే ఉండదు
- రాజంపేట టిడిపి ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు

**రాజంపేట, మేజర్ న్యూస్ :** రాజ్యాంగం పట్ల గాని రాజ్యాంగం రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై గాని వైసీపీ పార్టీకి గానీ వైసీపీ నాయకులకు కానీ ఏ మాత్రం గౌరవం లేదని, అందుకే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి కులాల మధ్యచిచ్చుపెట్టి, రాష్ట్రంలో అశాం తిని నెలకొల్పేందుకు వైసిపి పన్నిన కుట్ర క్షమించరానిదని రాజంపేట టిడిపిఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు తెలియ జేశారు. గురువారం రాజంపేట టిడిపి కార్యాలయంలో

మిగతా 2లో

## వైసిపి కుట్రలపై కదం తొక్కిన దళిత నేతలు

- రాజంపేటలో భారీ ర్యాలీ
- అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం
- నిందితులకు కఠిన శిక్ష విధించాలని డిమాండ్

**రాజంపేట, మేజర్‌న్యూస్ :** వైయస్ఆర్సీపీ పార్టీ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి కులాల మధ్య చిచ్చు పెట్టేందుకు చేస్తున్న కుట్రలపై టిడిపి దళిత నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రాజంపేటలో భారీ ర్యాలీ నిర్వహించారు. గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ వెదురు కుప్పం మండలం దేవలంపల్లి లో అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడం, ఆ సంఘటన టిడిపిపై నెపం నెట్టి ప్రభుత్వాన్ని ప్రతిష్ట పలు చేయాలని చూస్తున్నారని తెలుగుదేశం నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం రాజం పేట ఆర్ఎస్ రోడ్డు నుంచి ఆర్ అండ్ బి బంగ్లా సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ భారీ ర్యాలీ నిర్వహించారు.దారి పొడవున వైసిపి డౌన్ డౌన్,, పులివెందుల ఎమ్మెల్యే డౌన్ డౌన్ నినాదాలు చేస్తూ,వైసీపీ నేతలే అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టి దాన్ని తెలుగుదేశం పార్టీ వర్గీయులపై నెట్టేం దుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద బైఠాయించి టిడిపి నేతలు నిరసన తెలియజేశారు.వైసీపీ ప్రభు త్వంలో దళిత డాక్టర్ సుధాకర్ మాస్కులు

మిగతా 2లో



## జగన్ డైరెక్షన్...సర్పంచ్ యాక్షన్



మిగతా 2లో

- రాష్ట్రంలో అలజడి సృష్టించేందుకే కుట్రలు
- వైసిపి కుట్రలపై ప్రతి ఒక్కరు స్పందించాలి
- రాజకీయం కోసం అంబేద్కర్‌ను వాడుకోవడం బాధాకరం
- రాష్ట్ర టిడిపి సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్

**అన్నమయ్య జిల్లా బ్యూరో,మేజర్‌న్యూస్ :** తాడేపల్లి ప్యాలెస్ పెద్దల నుంచి వచ్చిన సూచనల మేరకే దేవళంపేటలో అంబేద్కర్ విగ్రహానికి సర్పంచ్ గోవిందయ్య నిప్పు పెట్టారని టిడిపి రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ తెలియజేశారు. గురువారం ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో అలజడులు సృష్టించేందుకే

## అభివృద్ధి కోసం ముఖ్యమంత్రికి ముక్కా వినతి



- నియోజకవర్గంలో పలు సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి
- చంద్రబాబు, లోకేష్‌ను కలిసిన రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానందరెడ్డి

**అన్నమయ్య జిల్లా బ్యూరో, మేజర్‌న్యూస్ :** రైల్వే కోడూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు అండదండలు అందించాలని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్, కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కారూపానంద రెడ్డి గురువారం ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను కలిసి విన్నవించారు. విజయవాడలో ముఖ్యమంత్రిని కలిసిన సందర్భంగా రైల్వే కోడూరులో చేపట్ట వలసిన అభివృద్ధి విషయాలు, అందుకు ప్రభుత్వంనుండికావలసిన అండదండలు, మంజూరు చేయవలసిన అనుమతుల గురించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. అలాగే ఐటి,విద్య శాఖల మంత్రి నారా లోకేష్‌కి ఓబులవారిపల్లి మండలం, మంగంపేటలోఏపీఎండీసీస్కూల్ అదనపు బిల్డింగ్ ఇంటర్ కాలేజీ మంజూరు, చిట్వేల్ మండలంలో ఏపీ ఎండీసీ స్కూల్ కావాలని ముక్కా రూపానంద రెడ్డి కోరగా రైల్వే కోడూరు అభివృద్ధి విషయంలో



మిగతా 2లో

సూర్య www.suryaa.com

# వైసీపీ కోసం టీడీపీలో

(మొదటి పేజీ తరువాయి)

కారణం ఎన్నో ఏళ్లుగా జరుగుతున్న నకిలీ మద్యం అక్రమ రవాణా మరియు తయారీ రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డి మద్యం కేసుల్లో బెయిలు విడుదలైన వెంటనే అదికూడా ఆ నియోజకవర్గానికి చెందిన టిడిపి నాయకులు విదేశాలలో ఉన్న సమయంలో బయట పడడం,అలాగే రాజంపేట నియోజకవర్గం లో మొన్నటి ఎన్నికలో పోటీ చేసిన టిడిపి అభ్యర్థి వైసీపీ లోకి వెళ్లడం చూస్తుంటే టీడీపీ నాయకుల అనుమానాలు నిజమే అనిపిస్తుందని పలువురు తెలియజేస్తున్నారు.దీనికి తోడు అన్నమయ్య జిల్లాలో ఈ రెండు నియోజకవర్గాలలో టీడీపీ ఓడిపోవడం తో ఈ ఆరోపణలేకు మరింత బలం చేకూరుతుంది.మరి ఇలాంటి వైసీపీ మద్దతు దారులు ఇప్పటికే టీడీపీ లో చాలా మంది ఉన్నారని,వారిని త్వరగా గుర్తించక పోతే పార్టీ బాలేపడడం అసాధ్యం అని పలువురు తెలియజేస్తున్నారు.

**టిడిపి లోకి వచ్చేందుకు కోవర్టుల సహకారం :** వైసిపి అధికారం కోల్పోవడం, గతంలో తాము చేసిన అన్యాయాలను కప్పిపుచ్చుకునేందుకు ఇప్పటికే పార్టీలో ఉన్న కోవర్టుల ద్వారా టిడిపిలోకి వచ్చేందుకు కొందరు వైసీపీ నాయకులు జోరుగా మంతనాలు జరుగుతున్నారని, ఇప్పటికే కోవర్టుల దెబ్బకు అసలైన టిడిపి కార్యకర్తలు తీవ్రంగా నష్టపోయారని, ఇప్పుడు వైసీపీ నాయకులను టిడిపి లోకి తెచ్చేందుకు ఈ వైసిపి సానుభూతి పరులే అసలైన టిడిపి కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేస్తూ పూర్తిగా వైసిపికి దాసోహమై టిడిపి పతనానికి భారీగా కృషి చేస్తూ, తమ అనుచరులను, వైసీపీలో అనుకూలంగా ఉండేవారిని, భవిష్యత్తులో టిడిపికి చెడు చేసే వారిని టిడిపిలోకి తీసుకువచ్చి పార్టీలో గందరగోళంగా పరిస్థితిని తయారు చేసి ఎట్టి పరిస్థితుల్లోనూ అన్నమయ్య జిల్లాలో టిడిపిని బలోపేతం కాకుండా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నారని ఇటీవల జరుగుతున్న సంఘటనలతో పాటు అనేకమంది వ్యవహరిస్తున్న తీరును చూస్తే స్పష్టంగా అర్థం అవుతుంది అని టిడిపి నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధిష్టానం స్పష్టమైన వైఖరితో నియోజకవర్గాలలో ఇష్ట రాజ్యాంగ వ్యవహరించే నాయకులపై గట్టి చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

**రాజంపేటలో నయా నాటకాలు :** మొన్నటి వరకు టిడిపి క్యాడర్లో అనిచ్చితి నెలకొని ఇటీవలే అన్ని సర్దుకుంటున్న సమయంలో ఇప్పుడు కొత్తగా రాజంపేట నియోజకవర్గం లో నయా నాటకాలు మొదలయ్యాయని పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. టిడిపి ఇన్చార్జిగా చమర్తి జగన్మోహన్ రాజును ప్రకటించిన తర్వాత అన్ని మండలాలలోనూ నాయకులను కలుపుకొని పోతూ టిడిపి కార్యకర్తలకు పెద్దపీట వేస్తూ పదవుల్లోనూ, పనుల్లోనూ వారికి ప్రాధాన్యతిస్తున్నారు. అయితే ఎప్పుడు నియోజకవర్గంలో ఎటువంటి కార్యక్రమాలు గాని ప్రజలకు అందుబాటులో కానీ లేని కొందరు నాయకులు తమ ఇష్టారాజ్యంగా ప్రకటనలు చేయడం, మరి కొంత మంది ప్రభుత్వం మాదే అంటూ సామాజిక వర్గాలను అడ్డుపెట్టుకొని ఎక్కడ వైసీపీ నాయకులు అవినీతి చేస్తున్న వారికి అండగా నిలుస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. మరికొందరైతే ముఖ్యమంత్రి నుంచి మిగతా మంత్రుల వరకు అందరూ నా దోస్తులే నేను చెప్పిందే వినాలి అని ఎలా కొందరు వైసీపీ నాయకులకు అనుగుణంగా అధికారుల వద్ద పెత్తనాలు చేస్తున్నట్టు సమాచారం. ఇలా ఒకరేమిటి టిడిపిని బలోపేతం కాకుండా రాజంపేటలో కోలుకోనివ్వకుండా తమ వ్యాపార లావాదేవీల్లో, ఆర్థిక లావాదేవీల్లో పార్ట్నర్స్ గా ఉన్న వైసిపి నాయకుల కోసం సొంత పార్టీని తుంగలో తొక్కేందుకు కూడా సిద్ధమయ్యారు. పోనీ వీరికి రాజంపేట నియోజకవర్గంలో ఏమైనా ఓట్లు ఉన్నాయంటే అది లేదు. టిడిపిలో స్వాతంత్రం ఎక్కువై పోవడంతో ఎవరికి నచ్చినట్లు వారు తమ స్వార్థ ప్రయోజనాల కోసం టిడిపిముసుగు వేసుకొని అనేకమంది వైసిపి నాయకులను టిడిపిలోకి తీసుకువస్తూ గుట్టు చప్పుడు కాకుండా సైకిల్ కు ములుగు రంగు వేసేందుకు సిద్ధమయ్యారు. ఒకవేళ అలా జరిగిన రేపటి ఎన్నికలకు ముందు తిరిగి సైకిల్ కి బులుగు రంగు వేసిన నాయకులంతా తిరిగి ఫ్యాన్కు బులుగు రంగులు వేయడం తప్ప తెలుగుదేశం పార్టీకి వరగడం ఏమీ ఉండదని, ఇప్పటికైనా అధిష్టానం స్వార్థం కోసం టిడిపి కార్యకర్తల భవిష్యత్తును నాశనం చేస్తున్న కింగ్ కోవర్టుల భరతం పట్టాలని, లేదంటే మాత్రం టిడిపి ముసుగులో జరిగే అనేక అనర్థాలకుపార్టీభవిష్యత్తుతేఅంధకారంలోమారుతుందని, రాజంపేట లోనయా నాటకాలు చేస్తున్న నాయకులపై ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు తెలుగు తమ్ముళ్లు కోరుతున్నారు.

## ఎన్ని కుట్రలు పన్నినా తిప్పి కొడతాం

ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వని రాష్ట్ర ప్రజలపై కక్షకట్టుకొని ఏదో ఒక వంకతో రాష్ట్రంలో అలజడులు సృష్టించాలని ఉద్దేశంతో వైసిపి పార్టీ దిగజారుడు రాజకీయాలు చేస్తుందని, వైసీపీ సర్పంచ్ చేత అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టించి తిరిగి ప్రభుత్వం పై బురద జల్లెల కుట్ర పన్నారని, అయితే మంచి ప్రభుత్వానికి దేవుడు అండ ఉన్నట్లు వైసిపి చేసే కుట్రలను ఎప్పటికప్పుడు అధికారులు భగ్నం చేయడంతో వైసిపి అసలు రూపం బయటపడిందని ఆయన తెలియజేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందుతుంటే ఓర్చుకోలేక, భవిష్యత్తు ఉంటుందో లేదో అర్థం కాక ఎలాగైనా రాష్ట్రంలో గందరగోళ వాతావరణం నెలకొల్పాలని, కులాల మధ్య చిచ్చుపెట్టి రాష్ట్రాన్ని అభివృద్ధి జరగకుండా చూడాలని వైసీపీ పార్టీ నాయకులు పన్నుతున్న కుట్రలను రాష్ట్ర ప్రజల ఎవ్వరు ఒప్పుకోరని ఆయన తెలియ జేశారు.ప్రజలు బుద్ధి చెప్పినా,11 సీట్లు ఇచ్చినా రాష్ట్రం లో అశాంతి నెలకొల్పేందుకు భారీగా కుట్రలు పన్నుతున్నారనీ,రాష్ట్ర ప్రయోజనాల కోసం దేనికైనా



సిద్ధమని,రాష్ట్రం అభివృద్ధి చెందుతూ ఉంటే ఓర్వలేక కుట్రలు పన్నుతున్నారనీ,అంబేద్కర్ కి నిప్పు పెట్టిన వారికి,పెట్టించిన వాటికి తగిన గుణపాఠం చెప్తామని,ఓట్ల కోసం దళితులను వాడుకోవడం కాదు,వారిజీవితాలుమార్చడంకోసం పనిచేయాలనీ,వైసీపీ అరాచకాలు కూటమిప్రభుత్వహయాంలోసాగనివ్వమని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి , టీఎన్ఎస్ఎఫ్రాష్ట్రప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, రాజంపేట టిడిపి మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ కొల్లి రెడ్డయ్య నాయుడు, మంద శీను, రామమోహన్, తెలుగు యువత నిరుద్యోగ జేఏసీ కన్వీనర్, సిద్ధిక్. పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కోసం ముఖ్యమంత్రికి ముక్కా వినతి

(మొదటి పేజీ తరువాయి)

తాము కట్టుబడి ఉన్నామని, అభివృద్ధికి కావలసిన అన్ని సహాయ సహకారాలు అందిస్తామనిముఖ్యమంత్రితెలియజేయగా, పాఠశాలలవిషయంలోతప్పకుండాశాంక్షన్ చేస్తామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చినట్లు రైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ తెలియజేశారు.ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు అభివృద్ధి కోసం నిరంతరం పనిచేస్తున్నామని, గ్రామాలలో మౌలిక సదుపాయాలతో పాటు, విద్యా సంస్థలు, తాగు సాగునీరుపుష్కలంగాఉండేలా చర్యలు తీసుకుంటున్నామని,అలాగేనియోజకవర్గ వ్యాప్తంగా ప్రతి గ్రామాన్ని అభివృద్ధి దిశగా నడిపించికూటమిప్రభుత్వంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని ఆయన తెలియజేశారు.

## జగన్ డైరెక్షన్...సర్పంచ్ యాక్షన్

(మొదటి పేజీ తరువాయి)

కుట్రలు పన్నుతున్నారని, ప్రభుత్వం పై బురద చల్లేందుకు ప్రపంచమే కొనియాడుతున్న అంబేద్కర్ విగ్రహాలకు నిప్పు పెట్టడం చూస్తుంటే వైసీపీ దిగజారుడు రాజకీయాలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని, అంబేద్కర్ భావితరాలకు మార్గ దర్శిగా నిలిచారని, మరి స్వార్థ రాజకీయాలతో ఉనికి కోసం అలాంటి మహోన్నత వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేయడం చూస్తుంటే వైసీపీ నాయకుల మైండ్ సెట్ అర్థమవతుందని,అన్నిఆధారాలతోనిందితుల బాగోతం బట్టబయలైందని, వైసిపి నాయకులు కార్యకర్తలు ఏమి చేసినా జగన్ కు మాత్రం చీమకుట్టినట్టైనా ఉండదని, దళితులను తన కార్లతో తొక్కించే జగన్ రెడ్డికి, మాస్కు అడిగితే పాపానికి డాక్టర్ వేధించిన జగన్ రెడ్డికి, డ్రైవర్ను హతమార్చిన ఎమ్మెల్సీకి వంత పాడే జగన్ రెడ్డికి అసలు దళితుల విలువ తెలుసా అని ఆయన ప్రశ్నించారు. దళితులు మా అత్తలు మామలు అని చెప్పి ఓట్ల కోసం గ్రామాలు చేయడం తప్ప వారి భవిష్యత్తు కోసం ఏమాత్రం పని చేయరని, అందుకే దళితులకు ఆరాధ్యుడైన అంబేద్కర్ విగ్రహానికి కూడా నిప్పు పెట్టించి ఏమీ తెలియని వ్యక్తిగా ప్రభుత్వం పై బురదల్లేందుకు సిద్ధమయ్యారని, మరి తప్పు చేసిన వాడు ఎప్పటికైనా శిక్షించబడాలి కాబట్టి ఆ భగవంతుడే అన్ని శాఖలతో వైసిపి సర్పంచ్ చేసినదురాగతాన్నిబయటపెట్టారని, వెంటనేసదరునిందితులను కఠినంగా శిక్షించి భవిష్యత్తులోఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి విషయాలలో రాష్ట్రంలో అలజడులు సూచించేందుకు కుట్రలు పొందుతున్న వైసిపి పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలే తగిన గుణపాఠం మరోసారి చెప్పబోతున్నారని ఆయన తెలిపారు.

## వైసిపి కుట్రలపై కదం తొక్కిన దళిత నేతలు





అడిగిన పాపానికి చిత్రహింసలు పెట్టి చంపిన పాపం ఎవరిదనీ,దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎమ్మెల్సీ అనంత బాబుకు రాచ మర్యాదలు చేసినది ఎవరని,దళితులపై ఏదో ప్రేమ వలకబోసినట్టు నటించడం జగన్ రెడ్డికి అలవాటేనని ,వైసిపి నాయకులు కుట్రల్లు, విధ్వంసాలు అరాచకాలు చేసి కూటమి ప్రభుత్వంపై నెట్టడం ప్రజలు గమనించాలన్నారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ అనిత దీప్తి, రాష్ట్ర టీఎన్ఎస్ఎఫ్ ప్రధాన కార్యదర్శి రేవూరు వేణుగోపాల్, రాష్ట్ర టిడిపి కార్య నిర్వహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, దళిత నాయకులుకార్యకర్తలు యువత పాల్గొన్నారు.



# నమస్తే కార్యక్రమాన్ని వేగవంతంగా ముందుగా తీసుకెళదాం

**– ఆత్మగౌరవంతో జీవించడానికి చేయూతనిద్దాం**



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** రాయచోటి,బి.కొత్తకోట మరియు పుత్తూరు మున్సిపాలిటీలలో పనిచేస్తున్నటువంటి నమస్తే ప్రోగ్రాం కో–ఆర్డినేటర్ల రౌండ్ టేబుల్ సమావేశం గురువారం దేవత నగర్ నందు చైతన్య సర్వీస్ సొసైటీలో జరిగింది.ఈ సమావేశంలో అన్నమయ్య జిల్లా నమస్తే డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ జి.వి ఎస్ బాబు మాట్లాడుతూ ఈ నెల అనగా అక్టోబర్ 14వ తేదీ బి.కొత్తకోటలో నమస్తే కార్యక్రమం ప్రారంభమవుతుందని అందులోకి మున్సిపల్ కమిషనర్ జీ.వి పల్లవి అనుమతి ఇస్తూ ఈ కార్యక్రమం ఇక్కడ చేయడం ఎంతో హర్షణీయమన్నారు.శ్రావ్య ఇన్ఫోటెక్ మోహన మరియు డాక్టర్ జీవీఎస్ బాబుతో కలిసి వినతిపత్రం డాక్టర్ జీవీఎస్ బాబుతో అందజేశారు.పుత్తూరు మున్సిపాలిటీ కో–ఆర్డినేటర్ కవితా రాణి మాట్లాడుతూ నమస్తే యాప్ మొబైల్లో ఎలా ప్రొఫైలింగ్ చేయాలనే అంశంపై సర్వేయర్లకు విపులంగా విశదీకరించారు.రాబోయే 14వ తేదీ బి.కొత్తకోట నమస్తే ప్రారంభోత్సవానికి రాయచోటి మున్సిపాలిటీలో పనిచేస్తున్న గీతాంజలి పుత్తూరు మున్సిపాలిటీలో పనిచేస్తున్న బ్యాలాలు హాజరై కార్యక్రమాన్ని జయప్రదం చేయడంలో ప్రముఖ పాత్ర వహించాలని అన్నారు.చైతన్య సర్వీస్ సొసైటీ ఫౌండర్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంపీ ఆనందన్ మాట్లాడుతూ నమస్తే కార్యక్రమం చాలా అణగారిన వర్గాల వారిని అభ్యుదయం వైపు తీసుకున్న దిశగా పనిచేస్తుందని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం మాకు ఎంతో సంతోషమన్నారు.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కృష్ణ చరణ్,బి.కొత్తకోట సర్వేయర్ నరేంద్ర,రాయచోటి సర్వేయర్ గీతాంజలి,పుత్తూరు సర్వేయర్ బ్యాలా తదితరులు పాల్గొన్నారు.

## పాస్‌పోర్ట్ పోయినది

పసుపులేటి బాలాజీ S/o పసుపులేటి నాగన్న D.No.54/20, గాలివీడు రోడ్డు,కొత్తపేట, రాయచోటి మండలం. అన్నమయ్య జిల్లా, A.P నా ఇండియన్ ఒరిజినల్ పాస్‌పోర్ట్ నెం: P50595573ని పోగొట్టు కున్నాను. రాయచోటి బస్టాండ్ లో కడపకు పోవుటకు బస్టాండ్‌లో ఉండగా పోయినది. ఎవరికైనా దొరికినచో ఈ కింది నెంబర్ కు 7989530535కు తెలియ జేయగలరని కోరుచున్నాను.

# వైద్యం ప్రజల హక్కు - అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే

### మాజీ శాసనమండలి సభ్యులు డాక్టర్ యం.గేయానంద్ పిలుపు - మెడికల్ కళాశాల పరిరక్షణకై సన్నాహక సదస్సు విజయవంతం - ఈ 27న సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడికి ఏకగ్రీవ తీర్మానం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైద్య సౌకర్యం పొందడం ప్రజల ప్రాథమిక హక్కు,అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే అని మాజీ శాసనమండలి సభ్యులు డాక్టర్ యం.గేయానంద్ తెలిపారు.పభుత్వ రంగంలోనే వైద్య విద్య,ప్రజారోగ్యం కొనసాగాలని కోరుతూ జనవిజ్ఞాన వేదిక,ప్రజారోగ్యవేదిక,భారత విద్యార్థి ఫెడరేషన్ సంయుక్త నిర్వహణలో మదనపల్లె పట్టణంలో ఒక ప్రైవేటు ఫంక్షన్ హాలులో గురువారం సన్నాహక సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గేయానంద్ మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో పబ్లిక్,ప్రైవేటు పార్టనర్‌షిప్ (పిపిపి) విధానాన్ని అమలు చేయడం ప్రజా వ్యతిరేక చర్య అన్నారు.రాజ్యాంగ నిర్దేశిక సూత్రాల ప్రకారం వైద్య సౌకర్యం పొందడం ప్రజల ప్రాథమిక హక్కు అని ఆయన చెప్పారు.దీనిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్నారు.దేశంలో నయా ఉదారవాద విధానాలు ప్రారంభమైనప్పటీ నుంచి ఆరోగ్య రంగంలో ప్రైవేటీకరణ,కార్పొరేటీకరణ ప్రారంభమయిందన్నారు.దీనివల్ల ప్రభుత్వ ఆస్పత్రులపై పెట్టుబడి బాగా తగ్గుతోందన్నారు.ఆరోగ్యశ్రీ,పిఎంజెఎవై వంటి పథకాల ద్వారా ప్రభుత్వ నిధులను ప్రైవేట్ ఆస్పత్రులకు కట్టబెడుతున్నారని చెప్పారు.అదే సమయంలో ప్రభుత్వ ఆస్పత్రుల కోసం ఖర్చు చేయడానికి నిధులు లేవంటున్నారని విమర్శించారు.ప్రైవేట్ రంగం లాభామే పరమావధిగా పనిచేస్తోందని ప్రపంచమంతా నిర్ణయానికి వస్తుంటే రాష్ట్రంలో మాత్రం ప్రైవేటీకరణవైపు పోవడం చాలా దారుణమని చెప్పారు.నీతి ఆయోగ్ నివేదిక ప్రకారం ఆరోగ్య సూచికలో రాష్ట్రం 17వ స్థానంలో ఉందన్నారు.ప్రభుత్వం తన బాధ్యతగా ఆరోగ్య వ్యవస్థను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు.రాష్ట్రంలో 10 వైద్య కళాశాలలను పిపిపి ద్వారా ఏళ్ల తరబడి ప్రైవేట్‌కు అప్పగించడం ప్రజావ్యతిరేక చర్య అని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ విధానం వల్ల ప్రతిఏటా ఎస్సి,ఎస్టి,బిసి విద్యార్థులు వెయ్యి సీట్లు కోల్పోతారని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిని ప్రజలు,ప్రజాసంఘాలు,మేధావులు రాజకీయాలకు అతీతంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. సమాజం అభివృద్ధి చెందాలంటే విద్య,వైద్యం వంటి ప్రజా సర్వీసులు ప్రభుత్వం రంగంలో ఉండాలని చెప్పారు.పిపిపి విధానం ద్వారా వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆస్పత్రులు కూడా ప్రైవేటీకరణ అవుతాయని ప్రజా ఆరోగ్యవేదిక అధ్యక్షులు ఎంవి రమణయ్య అన్నారు. అంతిమదశకు చేరుకున్న నయాఉదారవాద విధానాలనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇంకా పట్టుకుని వేలాడుతున్నారని విమర్శించారు.ప్రమాద కరమైన పిపిపి విధానంపై పోరాటం చేయాలని కోరారు. ప్రభుత్వ రంగ వైద్య ప్రాధాన్యత కరోనా సమయంలో దేశానికి అర్ధమైందని చెప్పారు.ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వెనక్కి తీసుకోవాలని,ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలని కోరుతూ ఈ నెల 27న మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం ముట్టడి చెయ్యాలని సిపియం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ప్రవేశపెట్టిన తీర్మానం సదస్సు ఆమోదం తెలిపింది.దీనికోసం ప్రజా సంఘాలు,మేధావులతో కలిసి పోరాటం చేయాలని కోరింది. విసికేపార్టీరాష్ట్రనాయకులు పిటియం శివప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ వైద్య కళాశాలలకు అనుబంధంగా ఏర్పాటు చేసే 300 పడకల ఆస్పత్రితోనే పేదరోగులకు ఉచితంగా నాణ్యమైన వైద్యసేవలు అందుతాయన్నారు. కేంద్రం 60 శాతం ఇస్తున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక భారం పేరుతో పది వైద్య కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదన్నారు.ఈ అంశంపై ప్రభుత్వం ప్రజాభిప్రాయాన్ని పెడచెవిన పెట్టిన నేపథ్యంలో ప్రజాసంఘాలతో ఐక్యకార్యచరణ రూపొందించి ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాన్ని ఎండగడతామని హెచ్చరించారు.బహుజన సేన రాష్ట్ర అధ్యక్షులు శ్రీ చందు మాట్లాడుతూ ప్రజాభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా ముందుకెళ్తే ప్రభుత్వాలు మనుగడ సాధించలేవని హితవు పలికారు.వైద్యం ప్రభుత్వ రంగంలో ఉంటే పేద,మధ్యతరగతి ప్రజలకు జరిగే మేలు గురించి ఎయిమ్స్ ఆస్పత్రి ప్రత్యక్ష సాక్ష్యమన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సాహెబ్ మాట్లాడుతూ ఒక్కసారి ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే ఆర్థికంగా చితికిపోతున్న సంఘటనలు నేడు గమనిస్తున్నామని,ఇలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వ ఆస్పత్రుల సేవలను విస్తృత పర్చాల్సిన అవసరం ఉందని వివరించారు.సదస్సుకు అధ్యక్షత వహించిన జనవిజ్ఞాన వేదిక నాయకులు టి.హరీంద్రనాథ్ శర్మ మాట్లాడుతూ గత 37 ఏళ్లుగా విద్య,వైద్య రంగాలపై జెవివి కృషి చేసోందని,ప్రభుత్వ వైద్య కళాశాలలపై ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి పోతబోలు రెడ్డెప్ప,సిఐటియు నాయకులు ప్రభాకర్ రెడ్డి,ఎస్ఎఫ్ఐనాయకులుఆఫ్రిద్,షామీర్,ఐద్వా నాయకులు భాగ్యమ్మ,రెడ్డి ప్రసన్న,అంగన్వాడీ యూనియన్ నాయకులు రాజేశ్వరి,మధురవాణి,ఆశా కార్యకర్తల సంఘం నాయకులు మల్లీశ్వరి,శంకరమ్మ తదితరులు పాల్గన్నారు.

## పీలేరు అభివృద్ధికి నాంది పలికిన జీవి చంద్రశేఖర్ రెడ్డి, జీవి శ్రీనాథ్ రెడ్డి



**పీలేరు మేజర్‌న్యూస్ :** పీలేరు పంచాయతీ అభివృద్ధికి మాజీ శాసనసభ్యుడు దివంగత జీవి చంద్రశేఖర్ రెడ్డి, అతని కుమారుడు చిత్తూరు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, మాజీ శాసనసభ్యుడు జీవి శ్రీనాథ్ రెడ్డిపాలనలో మాత్రమే అభివృద్ధి జరిగాయి. తాను రాజకీయాల నుండి వైతొలిగారు, పీలేరుకు పీలేరు నియోజకవర్గానికి తండ్రి చంద్రశేఖర్ రెడ్డి, నేను ప్రజలకు చేసిన సేవలు అభివృద్ధి పనులు సంతృప్తినిచ్చాయని రాజకీయాలకు దూరంగా ఉంటానని గత వారంలో ప్రకటించారు. ఈ సందర్భంగా వారు చేసిన అభివృద్ధి పనులను నేటి దినపత్రికసూర్య విలేఖరి పాఠకులకు తెలియజేస్తున్నారు.1952లోపంచాయతీలు ఏర్పడ్డాయి. 1955 లోనియోజకవర్గాలు వచ్చాయి.1958 నుండి 1961 వరకు జీవి చంద్రశేఖర్ రెడ్డి పీలేరు పంచాయతీ సర్పంచ్‌గా ఉన్నారు.1962నుండి1965 వరకుచిన్న గొట్టి గళ్ళు పంచాయితీ సమితి అధ్యక్షుడిగా ఉన్నారు. అప్పట్లో పీలేరు పంచాయతీ కార్యాలయం అద్దె భవనంలో ఉండేది. జీవి చంద్రశేఖర్ రెడ్డి చొరువతో జిల్లా కలెక్టర్ తో సంప్రదించి సర్వేనెంబర్ 135 విస్తీర్ణం 1.75 సెంట్ల ప్రభుత్వ భూమిని పంచాయతీ కార్యాలయం నిమిత్తం కేటాయించు కున్నారు. వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అప్పటి జనాభా సుమారు 8000 మాత్రమే పీలేరు గ్రామం చిత్తూరు మదనపల్లి రాయచోటి తిరుపతికి మధ్యలో ఉన్నందున ఎటు వెళ్లాలన్న 50 కిలోమీటర్లు వెళ్లాల్సిందే. ఈ విషయాన్ని తెలిసిన ప్రభుత్వం సబ్ రిజిస్టర్, తాసిల్దార్, పోలీస్ స్టేషన్, సబ్ కోర్ట్, ఉప కారాగారం, సబ్ ట్రెజరీ ఏర్పాటు చేశారు.1967లో జీవి చంద్రశేఖర్ రెడ్డి శాసనసభ్యునిగా ఎన్నికయ్యారు.శ్రీరౌద్రాల అంకాలమ్మ దేవాలయం మాన్యం జాగాలో 30 పడకల ప్రభుత్వ వైద్యశాలను నిర్మించారు. ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ఉన్న రాష్ట్రవేర్ హౌస్ గిడ్డంగులు నిర్మాణానికి , వ్యవసాయమార్కెట్ కమిటీ భవన నిర్మాణాలకు భూ సేకరణ చేశారు. తిరుపతి రోడ్డులోని ప్రభుత్వ జాగాలో రోడ్లు రహదారి శాఖ కార్యాలయాన్ని అతిథి గృహాలను ఏర్పాటు చేశారు. కడప రోడ్డులో చేప పిల్లల ఉత్పత్తి పెంపక కేంద్రాలకు భూ సేకరణ చేశారు. మదనపల్లి రోడ్డులోజడ్పీ ఉన్నత పాఠశాల నిర్మాణానికి భూ సేకరణ చేశారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత 1983లో జరిగిన జిల్లా పరిషత్ ఎన్నికలలో చిత్తూరు జిల్లా చిత్తూరు జిల్లా జడ్పీ చైర్మన్‌గా జీవి శ్రీనాథ్ రెడ్డి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. అప్పట్లో ఆయన అర్హులైన వారందరికీ ఉపాధ్యాయ ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పించారు.1994లో జరిగిన ఎన్నికలలోటిడిపిఅభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. ఇతని పాలనలో కడప రోడ్డులో అగ్నిమాపక కేంద్రం మంజూరు చేయించారు. యలమంద క్రాస్ మిట్ట మీద ఉన్న ప్రభుత్వ జాగాలు బాలుర, బాలికల పాంశాలలను వసతి గృహాలని మంజూరు చేయించారు. పట్టణ నడిబొడ్డులో ఆర్టీసీ బస్టాండు, గ్యారేజీ కార్యాలయం నిమిత్తం 23 ఎకరాల సేకరణ చేయించి కార్పొరేషన్ కి అప్పగించారు. తిరుపతి రోడ్డులో 11 కెవి సబ్ స్టేషన్, తిరుమల తిరుపతి దేవస్థాన కళ్యాణమండపం, అటవీశాఖ ప్లైయింగ్ స్క్వాడ్ కార్యాలయం, ఆర్టీసీ నల్లగుట్ట వద్ద ఉన్న ప్రభుత్వ భూమిలో బాలుర పాఠశాల, ఉర్దూ పాఠశాల, అయ్యప్ప రెడ్డి కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో వసతి గృహాన్ని, భవన నిర్మాణాలు చేయించారు. పశువుల వైద్యశాల వ్యవసాయ శాఖ కార్యాలయాలను అప్ గ్రేడ్ చేయించారు. జాతీయ బ్యాంకుల ఏర్పాటు కు తీవ్రంగా కృషిచేశారు.

## విశ్వం డిగ్రీ కళాశాలలో రెండు రోజుల వర్క్‌షాప్

### - తాజాపురోగతులు,ఏఐ అంశాలపై అవగాహన




కురబలకోట,మేజర్‌న్యూస్ : విశ్వం డిగ్రీ కళాశాల లోని లైఫ్ సైన్స్ విభాగం నందు గురువారం కళాశాల క్యాంపస్‌లో "నెక్స్ట్ జెన్ లైఫ్ సైన్సస్ ఇన్నోవేషన్స్ అండ్ ఆపర్ట్యూనిటీస్ ఫర్ ద ఫ్యూచర్ "అనే అంశంపై రెండు రోజుల వర్క్‌షాప్ ఏర్పాటు చేశారు.ఇందులో భాగంగా మొదటిరోజైన గురువారం వర్క్‌షాప్‌లో విద్యార్థులు మరియు అధ్యాపక సభ్యులకు లైఫ్ సైన్స్ లాబొరేటరీస్ రంగంలో తాజా పురోగతులు ఏఐ గురించి అవగాహన కల్పించడం ఆచరణాత్మక జ్ఞానాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకున్నారు.ప్రారంభ సెషన్‌లో అంగళ్లులోని విశ్వం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి.రఘునాథ రెడ్డి హాజరయ్యారు.నేటి డేటా - ఆధారిత ప్రపంచంలో లైఫ్ సైన్స్ ఇన్నోవేషన్స్ యొక్క ప్రాముఖ్యతను ఆయన హైలైట్ చేశారు.విద్యార్థులు తమ కెరీర్ అవకాశాలను పెంచుకోవడానికి కొత్త టెక్నాలజీలను స్వీకరించాలని ప్రోత్సహించారు.డాక్టర్ శిల్ప నయుని పీహెచ్డీ,యుకే సైంటిస్ట్ ఈమె రిసోర్స్ పర్సనుగా రావడం జరిగింది.వివిధ డొమైన్‌లలో వాస్తవ-ప్రపంచ కేస్ స్టడీస్ వంటి కీలక అంశాలను కవర్ చేసే అంతర్దృష్టితో కూడిన సెషన్‌లను అందించారు. ఆరోగ్య సంరక్షణ కెమిస్ట్రీ ,బోటనీ,బయోటెక్నాలజీ జూవాలజీ విద్య వంటి రంగాలలో భవిష్యత్తులో వచ్చే మార్పులకు అనుగుణంగా విద్యార్థులు మారాలని కూడా ఈ సెషన్‌లు దృష్టి సారించారు.విద్యార్థులు అధ్యాపక సభ్యులు సహా 200 మందికిపైగా ఈ వర్క్‌షాప్‌లో చురుకుగా పాల్గొన్నారు.ఇంటరాక్టివ్ చర్చలు ప్రదర్శనలు పాల్గొనేవారికి అభివృద్ధి చెందుతున్న సాధనాలు మరియు పద్ధతులను ఆచరణాత్మకంగా పరిచయం చేశారు.ఈ వర్క్‌షాప్ లో డా.సి రఘునాథరెడ్డి ప్రిన్సిపాల్, నరసింహులు కన్వీనర్,ఎం.అనురాధ (హెచ్ఓడీ),ఎం.శివ ప్రసాద్ (ఐక్యూఏసీ కో - ఆర్డినేటర్),అధ్యాపక సభ్యులు ఎం.నాగరాజు జీ.గంగభవాని మరియు విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## రాజంపేట డిపోను పరిశీలించిన ఆర్టీసీ ఎండీ తిరుమలరావు



**రాజంపేట మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావు గురువారం సాయంత్రం రాజంపేట ఆర్టీసీ బస్సు స్టాండును సందర్శించారు. బస్సు స్టాండు భవనాలు, ప్రయాణీకుల కోసం ఉన్న సౌకర్యాలను గురించి స్థానిక అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళా ప్రయాణిల కోసం సౌకర్యాలు మెరుపు పరుస్థామని. అలాగే గత మూడు రోజుల క్రితం సెట్టిగుంట వద్ద హెయిర్ ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవర్ పై జరిగిన ఘటనపై స్పందించారు డ్రైవర్ పై దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేశామన్నారు. ఆర్టీసీ డ్రైవర్లపై ఎవరైనా దాడి చేస్తే సహించేది లేదన్నారు.రాజంపేట నుండి రాయచోటి, శ్రీశైలం, హైదరాబాద్, పెంచలకోన, ప్రాంతాలకు బస్సు సర్వీసులను . త్వరలో పరిశీలించి బస్సు సర్వీసులను ప్రారంభిస్తామని అన్నారు.

రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మేనేజింగ్ డైరెక్టర్ మరియు చైర్మన్ ద్వారకా తిరుమలరావు : శ్రీ శక్తి పథకం మొదలై మహిళల ప్రయాణ శాతం పెరగడం మూలంగా వారికి బస్టాండ్లలో మెరుగైన వస్తువులు కల్పించనున్నాం....కొత్త బస్సులు 1050 వరకు రానున్నాయి,అవి రావడానికి మరో నాలుగు నెలలు టైం పడుతుంది.రద్దీ సమయాలలో డ్రైవర్లు, కండక్టర్లను ప్రయాణికులపై కోప్పడవద్దని చెబుతున్నాం.శిథిలావస్థకు చేరిన బస్టాండ్లను పూర్తిగా తొలగించి కడతాం.పలు బస్టాండ్లు వరద నీటిలోమునిగిపోకుండాహైట్‌పెంచుతున్నాం,ఇందులో కడప బస్టాండ్‌ను ఐదు అడుగుల హైట్ పెంచాం.పి.పి.పి మోడల్‌లో విజయవాడ ఆటో నగర్ బస్టాండ్‌ను అభివృద్ధి చేస్తాం నాలుగు అంతస్తుల ఆర్టీసీ భవనం నిర్మాణంచేసి,అందులో వచ్చే ఆదాయాన్ని ఇతర బస్ స్టేషన్ల అభివృద్ధి వెచ్చిస్తాం...బస్సు డ్రైవర్ లపై దాడులు చేసిన వాళ్లపై కేసు నమోదు చేసాం...ఇందులో మా డ్రైవర్ లైనా, ఆన్ కాంట్రాక్ట్ డ్రైవర్ లైనా మేము మా ఉద్యోగులుగానే భావిస్తాం...పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సారుపోతుంది నీరు కథనంపై స్పందన

▪ వృధాగా పోతున్న నీరు కట్ చేసిన అధికారులు ▪ ప్రతి విషయంపై దృష్టి పెడతాం ▪ ఎంపీడీవో శ్రీనివాసులు



**చిట్వేలి, మేజర్‌న్యూస్** : ఇటు మధ్యకాలంలో సారు పోతుంది నీరు అని నేటి దినపత్రిక సూర్య లో వచ్చిన కథనంపై మండల అభివృద్ధి అధికారి స్పందించారు. వృధాగా పోతున్న మండల పరిషత్ కార్యాలయం వెనుక భాగాన పైప్ లైన్ ను సరి చేశారు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చొరవ చూపుతా మనీ అధికారులు వెల్లడించారు. గురువారం, మండల అభివృద్ధి కార్యాలయం వెనకవైపు వృధాగా పోతున్న త్రాగునీరు, పైప్ లైన్ ను మరమ్మత్తులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఎటువంటి సమస్యలు మా దృష్టికి వచ్చిన వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. మండల అభివృద్ధి చెందడమే మా లక్ష్యంగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం ముందుకు వెళదామని తెలియజేశారు. చెత్తాచెదారాన్ని కూడా కార్యాలయం చుట్టూ సుబ్రపరిచి ప్రజలకు అనుకూలమైన వాతావరణం కార్యాలయం వద్ద ఉండేలా చేపడుతామన్నారు. సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న వినతులపై త్వరత గతిన వాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తామన్నారు. మండల పరిషత్ కార్యాలయ అధికారులతో ప్రతి విషయంపై చర్చించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చొరవ చూపుతామన్నారు.



# బస్సులు లేక ప్రయాణికుల ఇక్కట్లు

▪ బస్సు కోసం ఎదురుచూసిన మహిళా మణులు ▪ హైర్బ బస్సుల డ్రైవర్ల స్ట్రైక్‌తో ఆగిన బస్సులు

**చిట్వేలి, మేజర్‌న్యూస్ :** చిట్వేలి మండలంలో ఆర్టీసీబస్సులోఉచితంగాప్రయాణం చేస్తున్న మహిళా మణులకు ఇబ్బందులు తప్పలేదు. హెయిర్ బస్సుల డ్రైవర్లు స్ట్రైక్ చేస్తుండగా ఉన్న ఆర్టీసీ డిపోకు చెందిన బస్సులు తిరగడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది. రాజంపేట డిపోలో బస్సుల కొరత ఉన్నది అన్న విషయం అందరికీతెలిసిందేహెయిర్ బస్సులు లేకపోవడంతో ఉన్నబస్సులతోనేప్రయాణికులకుసేవలు అందించాల్సిన పరిస్థితి ఏర్పడింది. గురువారం, మండలంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద బస్సు కోసం మహిళలు వేచి వేచి చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. స్ట్రైక్ జరుగుతుందన్న విషయాన్ని తెలుసుకున్న ప్రయాణికులు బస్సులు లేకపోతే చేసేదేమీ లేక ఇంటికి వెనుతిరిగారు. హైర్‌బస్సుల యజమా నులుడ్రైవర్లతో చర్చలు జరుపుతున్నట్లు సమాచారం రాష్ట్రం నుండి ఆర్టిసిఎండితిరుమలరావు, రాజంపేటకు వస్తున్నాడు అన్న సందర్భంగా అధికా రులు రాజంపేటలో నిరసనతెలియజేస్తున్నవారితోచర్చించి సమస్యకు పరిష్కారందొరికేంతవరకుప్రయాణికులకు ఇబ్బందికరంగాఉంటుందనిఆర్టీసీఅధికారులు తెలియజేశారు. త్వరగాసమస్యకు పరిష్కారం చూపాలని ప్రయాణికులు మహిళా మణులు కోరుకుంటున్నారు.




# జీఎస్టీ 2.0తో సామాన్య,మధ్య తరగతి ప్రజలకు ఊరట

▪ కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హర్షం ▪ సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాల ఆవిష్కరణ



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్** : జీఎస్టీ 2.0లో భాగంగా ప్రజలకు ఉపయోగపడే నిత్యావసరాలు,గృహోపకరణాల వస్తువులపై జీఎస్టీ శాతాన్ని తగ్గించడంతో సామాన్యులపై భారం తగ్గిందని కురవంక సర్పంచ్ పసుపులేటి చలపతి హర్షం వ్యక్తం చేశారు.గురువారం పంచాయతీ పరిధిలోని స్థానిక సచివాలయం నందు ఉప సర్పంచ్ నాగరాజ,సచివాలయం,పంచాయతీ సిబ్బందితో కలిసి సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పసుపులేటి చలపతి మాట్లాడుతూ గతంలో జీఎస్టీల శాతం ఎక్కువగా ఉండటం వల్ల సామాన్యులు తీవ్ర ఇబ్బంది పడేవారన్నారు.పేదల ఇబ్బందులను పరిగణనలోకి తీసుకొని కేంద్ర ప్రభుత్వం చాలా వస్తువులపై జీఎస్టిని సవరించింద న్నారు.దీంతో పేద,మధ్యతరగతి కుటుంబాలకు ఊరట లభించిందనిపేర్కొన్నారు.అదేవిధంగాపంచాయతీ ప్రజలకుసచివాలయసిబ్బందిసూపర్‌సేవింగ్స్ - సూపర్ జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్నారన్నారు. ప్రజలు సైతంఏ వస్తువులపై జిఎస్టి తగ్గిందో ఆ వస్తువులను కొనుగోలుచేసేటప్పుడుపరిశీలించుకోవచ్చును న్నారు. ఎవరైనాదుకాణదారులుపాతజిఎస్టికి వస్తువు లు విక్రయిస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసు కోవచ్చునన్నారు.కావునజీఎస్టీపైప్రజలఅవగాహన పెంచుకొనిడబ్బునుఆదాచేసుకోవాలని సూచించారు.

# మిట్స్ యూనివర్సిటీలో ఏపీఎస్ఎస్డీసీ వారి ఆధ్వర్యంలో హ్యాండ్స్ ఆన్ వర్క్‌షాప్

**కురబలకోట,మేజర్‌న్యూస్** : మండలంలోని అంగళ్లు వద్ద గల మిట్స్ (మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మిట్స్ కళాశాల)లోని మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం వారు ఐసి స్టూడెంట్ చాప్టర్‌తో కలిసిఐసిఇంజిన్ డిస్మాంట్లింగ్ అండ్ అసెంబులుపై గురువారం ఒక రోజు హ్యాండ్స్-ఆన్ వర్క్‌షాప్‌ను నిర్వహించింది.ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ (ఏపీఎస్ఎస్డీసీ) వారి ఆధ్వర్యంలో ఆ సంస్థ టెక్నికల్ ఆఫీసర్ ఎం.గంగాధర్ రిసోర్సు పర్సనుగా వ్యవహరించారు.ఈ సందర్భంగా



ఆయన మాట్లాడుతూ ఇంటర్నల్ కంబషన్ (ఐసీ) ఇంజిన్ల ముఖ్య ఉపయోగాల గురించి ఆయన విద్యార్థులకు వివరించారు.అంతర్గత బాగాలు,పని సూత్రాలు అసెంబుల్ ప్రక్రియపై ఆచం ాణాత్మక అంతర్దృష్టులను అందించారు.ఆటోమోటివ్ ఇంజనీరింగ్‌లో విద్యార్థుల సాంకేతిక ఆచరణాత్మక జ్ఞానాన్ని పెంపొందించడానికి ఇంజిన్ మెకానిజమ్స్ మరియు నిర్వహణ పద్ధతులను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆయన వివరించారు.ఈ వర్క్‌షాప్ విద్యార్థులు ఐసీ ఇంజిన్‌లను డిస్మాండిల్ చేయడం మరియు అసెంబుల్ చేయడంలో హాండ్స్ ఆన్ అనుభవాన్ని పొందేందుకు వీలు కల్పించింది, యాంత్రిక వ్యవస్థలు వాటి పనితీరుపై లోతైన అవగాహనను కల్పించారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# కాళహస్తి ఎమ్మెల్యేలను కలిసిన టిడిపి నాయకులు




**సిద్ధవటం మేజర్‌న్యూస్** : కాళహస్తిశాసనసభ్యులు బొజ్జల సుధీర్ కుమార్ రెడ్డినికడపతెలుగుదేశం సీనియర్ నాయకులు పెనగలూరు శ్రీనివాసులు , (ట్రాన్స్ఫార్మర్ శీను ) మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు అనంతరం నూతన కాళహస్తి దేవస్థానం చైర్మన్ కలసిశాలువాతోసత్కరించిపూలమాలవేశారు ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట తెలుగుదేశం పార్టీ నాయకులు ఎంవి రమణ , నందలూరు తెలుగుదేశం పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం తదితరులు టిడిపి నాయకులు పాల్గొన్నారు



# ఈవో బ్రహ్మనందరెడ్డిని కలిసి సన్మానించిన తెలుగు యువత మండల అధ్యక్షులు నల్లారి రియాజ్



**పీలేరు మేజర్‌న్యూస్** : అన్నమయ్య జిల్లా పీలేరుగ్రామ పంచాయతీ ఈవోగా నియమితులైన బ్రహ్మానందరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దుశ్యాలవతో సత్కరించి అభినందనలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్. నూతనంగా పీలేరు పంచా యతీ ఈవోగా బాధ్యతలు తీసుకున్న బ్రహ్మానందరెడ్డితో మాట్లాడుతూ పీలేరు పట్టణ శుభ్రత,పరిశుభ్రతపై దృష్టి పెట్టి పరిశుభ్రంగా ఉంచడంతోపాటు, పట్టణ ప్రజలకు త్రాగునీరు కొరత లేకుండా చూడాలని కోరారు.అలాగే ప్రతిరోజు వచ్చే ప్రజా సమస్యలను కూడా పరిష్కరించి, పీలేరు పంచాయతీ పరిధిలో ఏ సమస్య ఉన్న పరిష్కార మార్గం చూపించాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో ఖాజా, ఫై రోజ్, షఫీ, రాకేష్, ఆబిద్, రేవంత్, షాహిద్ తదితరులు పాల్గొన్నారు.

# బోధనేతర పనులు బహిష్కరణ

**పుల్లంపేట, మేజర్‌న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం పుల్లంపేట ఫ్యాప్టో నాయకులు బోధనకు ఆటంకం కలుగుతున్న అన్ని రకాల బోధ నేతర పనులను ఈ నెల 10 తేదీ నుండి ప్రభుత్వ పాఠశాలల్లో బహిష్కరిస్తున్నట్లు స్థానిక ఎం ఆర్ సి నందు మెమోరాండం సమర్పించారు.ఈ సందర్భంగా ఫ్యాప్టో నాయకులు సి.వి.రమణ మూర్తి. సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, వి .సిద్ధయ్య,రమణమాట్లాడుతూఎన్నికలముందుఉపాధ్యాయులతో ఎటువంటి బోధనేతర పనులు చేయించబోమని మాట ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాశక్తి, జీఎస్టీ 2.0,గూగుల్ సీట్లు నింపడం లాంటిబోధనేతరపనులు ఉపాధ్యాయులు చేయాలని చెప్పడం తగదన్నారు. దీనివలన తరగతిలో ఉపాధ్యాయుడు ఏకాగ్రతతో బోధన చేయలేకున్నారని తెలిపారు. కాబట్టి ఈ నెల 10 నుండి ఉపాధ్యాయులు ఎటువంటిబోధ నేతర పనులు చేయరని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో క్యాప్టో నాయకులు ఎం. శివరాం ప్రసాద్, మునగపాటి శ్రీను, మాధవ మూర్తి, ఎస్ ఎం డి గౌస్, నాగభూషణం, పెంచలయ్య, మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.



# ప్రభుత్వ వ్యతిరేక విధానాలకు ప్రజలకు తెలియజేయడానికే రచ్చబండ

రాజంపేటలో అన్నమయ్య జిల్లా వైసిపి విస్తృతస్థాయి సమావేశం - హాజరైన మదనపల్లె వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్





**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** నకిలీ మద్యం స్కాంలో టిడిపి నాయకులు అడ్డంగా దొరికిపోతే కూటమి ప్రభుత్వం వైసిపికి అంటగట్టే ప్రయత్నం చేయడం సిగ్గుచేటని,దీనిని ప్రజలకు తెలియజేసే బాధ్యత వైసిపి నాయకులు,కార్యకర్తలదే అని మదనపల్లె వైసిపి సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ పేర్కొన్నారు.గురువారం అన్నమయ్య జిల్లా వైసిపి విస్తృతస్థాయి సమావేశం రాజంపేట మండలం ఆకేపాడులో జిల్లా అధ్యక్షులు,రాజంపేట ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సమావేశానికి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యేలు శ్రీకాంత్ రెడ్డి,రమేష్ రెడ్డి,చింతల రామ చంద్రారెడ్డి,కడప జిల్లా పరిషత్ చైర్మన్ సురేష్ బాబు,సీనియర్ నాయకులు సుగవాసి సుబ్రమణ్యం,తిమ్మారెడ్డి,మదనపల్లె పరిశీలకులు అనూషారెడ్డి,డా.ఇక్బాల్ అహమ్మద్,వజ్రపు భాస్కర్ రెడ్డి,మదనపల్లె నాయకులు మనుజా రెడ్డి,షమీమ్ అస్లాం, జింకా చలపతి,డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి,రఘునాథ్ రెడ్డి,వీఎస్ రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కేశవ రెడ్డి,గవెన్న,రెడ్డి శేఖర్ రెడ్డి,శీలం రమేష్,రమణా రెడ్డి,యూనస్,నూర్ మొహిద్దీన్ ఖాన్ హజరయ్యారు.ఈ సందర్భంగా నిస్సార్ అహమ్మద్‌మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి 2029లో సిఎం కావడం తథ్యమని ఆయన అధికా రం చేపట్టినతరువాతకార్యకర్తలకు అధిక ప్రధాన్యతనిస్తారని వివరించారు.మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డి ఆదేశాలమేరకు ప్రతి నియోజ కవర్గంలో కమిటీలు పూర్తి చేయడం,రచ్చబండ, మెడికల్ కాలేజీలు, నకిలీ మద్యంపైన పెద్దఎత్తున ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపు నిచ్చారు. నాయకులు, కార్యకర్తలు రచ్చబండ కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మెడికల్ కళాశాలపైన పోరాటం చేయడం ద్వారా ప్రజలకు నిజ నిజాలు తెలియాలని కోరారు. ములకలచెరువునకిలీమద్యం కేసులో టిడిపి నాయకులు పట్టుబడితే వైసిపి వారికి మీద నెట్టివేయడానికి జరుగుతున్న ప్రయత్నాన్ని ప్రజలకు తెలియజేసి చైతన్యం చేయాలని, ఏడాదిన్నారకే కూటమి ప్రభుత్వంపైన వచ్చిన వ్యతిరేకతను ప్రజలకు వివరించి,వచ్చేఎన్నికలలో ఓట్లుగా మలచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో వైసిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పొగాకుకు వ్యతిరేకంగా ఉద్యమిద్దాం

▪ పొగాకు రహిత సమాజాన్ని నిర్మిద్దాం ▪ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌కు సహకరిద్దాం ▪ జాతీయ పొగాకు నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి




**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్:** పొగాకు రహిత సమాజాన్ని నిర్మించి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ఏర్పడేందుకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని జాతీయ పొగాకు నియంత్రణ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రీవాణి కోరారు. గురువారం ఉదయం డైట్ నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమంలో భాగంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాణి మాట్లాడుతూ సిగరెట్టు, ఇతర పొగాకు సంబంధింత ఉత్పత్తుల యొక్క వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. పొగాకు వినియోగం వల్ల పర్యావరణ కాలుష్యం అవుతోందని మనిషి యొక్క ఆయుష్ క్షీణిస్తోందన్నారు.ప్రజలందరూ మంచి ఆహారపు అలవాట్లను అలవర్చుకోవాలని పొగాకు, వాటి ఉత్పత్తులకు దూరంగా ఉండాలని తెలియ జేశారు. సమావేశంలో పాల్గొన్న వారందరి చేత పొగాకు వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించారు . ప్రభుత్వ, ప్రైవేటు ప్రైవేట్ విద్యాసంస్థల పరిధిలో ఉన్న దుకాణాలలో సిగరెట్ ఇతర పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని తెలియ జేశారు. అతిక్రమించిన వారిపై సిఒటిపి ఏ -2003 చట్టం ప్రకారం చర్య తీసుకోవడం జరుగు తుందన్నారు. ఈ కార్యక్రమంలో డైట్ ఇన్చార్జి ప్రిన్సిపల్ మడితాటి నరసింహారెడ్డి, గర్ల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ సుమతి, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు శివ భాస్కర్, వెంకట సుబ్బారెడ్డి,ఉపాధ్యాయినిలుబిఎస్ పద్మావతి, శివ లక్ష్మి,ఛాత్రోపాధ్యాయులుతదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు అంతరాయంలేని విద్యుత్‌ను అందించడమే ధ్యేయం

విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సురేందర్ నాయుడు



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** వినియోగదారులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్తును అందించడమే ధ్యేయమని విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ సురేందర్ నాయుడు పేర్కొన్నారు.గురువారం రాయచోటి పట్టణంలోని విద్యుత్ సర్కిల్ ఆఫీస్ గల ఎస్.ఈ కార్యాలయంలో సమీక్ష సమావేశం జరిగింది.ఈ సందర్భంగా సురేంద్ర నాయుడు మాట్లాడుతూ విద్యుత్ వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్తును అందించేందుకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలోసూచనలుసలహాలుఇచ్చారు. ముఖ్యంగా వినియోగదారులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా విద్యుత్ ఉప కేంద్రాలలో,విద్యుత్ లైన్లలో మరమ్మత్తులు చేపట్టాలని ఆదేశించారు.అలాగే కొత్తగా సర్వీసులు తీసుకున్న విద్యుత్ వినియోగదారులకు ఎస్.ఓ.పి.నాన్స్ ప్రకారము సర్వీస్ కనెక్షన్లు మంజూరు చేయాలని ఆదేశించారు.అంతేగాక విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోకుండా ముందుగానే అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయినచో త్వరితగతిన వాటిని పునరుద్ధరించాలని ఆదేశించారు.అలాగే అధిక లోడు ఉన్న ప్రాంతాలలో అడిషనల్ ట్రాన్స్ఫార్మర్స్ బిగించిలో ఓల్టేజీసమస్యరాకుండాచర్యలు తీసుకోవాల న్నారు. వినియోగదారులందరికీ పి.ఎం.సూర్య ఘర్ సోలార్ రూఫ్ టాప్ బిగించుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. విద్యుత్ ఉద్యోగులు,ఓఅండ్ఎంస్టాఫ్ అందరూ వినియోగదారులకు అందుబాటులో ఉండి వారికి నాణ్యమైన విద్యుత్ అంద జేయాలని సూచించారు. విద్యుత్ ఉద్యోగులు,కార్మికులు అందరూ సోలార్ రూఫ్ టాప్‌లుఅమర్చుకోవాలనిఆదేశించారు. ఈకార్యక్రమంలోసూపరింటింగ్ఇంజనీర్,సీనియర్ అకౌంట్స్ఆఫీసర్,అన్నమయ్యసర్కిల్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ఇంజనీర్స్,అకౌంట్స్ స్టాఫ్ పాల్గొన్నారు.

# షాజహాన్ భాషాకు ఘన స్వాగతం పలికిన ఎన్నారై టిడిపి



**రాజంపేట, మేజర్ న్యూస్ :** మదనపల్లి టీడీపీ ఎమ్మెల్యే (ఎన్డీఏ ) షాజహాన్ భాషా కువైట్ కి రషీదా ఆహ్వానం మేరకు విచ్చేసిన శుభ సందర్భంగా కువైట్ ఎయిర్పోర్ట్‌లో వారికి ఎన్నారై టీడీపీ నాయకులు కంచన రెడ్డిశేఖర్ ,గల్ఫ్ జనసేన కన్వీనర్ కంచన శ్రీకాంత్,జగిలి ఓబులేసు ఎన్డీయే కూటమి పార్టీ నాయకులు మరియు తోటి మిత్ర బృందం ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మదనపల్లి ఎమ్మెల్యే కువైట్‌కి రావడం చాలా ఆనందంగా ఉన్నదనీ, కువైట్ పర్యటనలో ఆయన సంతోషంగా గడుపుతూ అలాగే ఆయన పాల్గొనే కార్యక్రమాలు జయప్రదం చేయాలని వారు కోరారు. గల్ఫ్ లో ఉన్న ఆంధ్రుల బాధలను తెలుసుకొని ప్రభుత్వం ద్వారా వారికి మరింత చేయుట అందించేలా విచ్చేయాలని వారు కోరారు.

# మండల స్థాయి క్రీడా పోటీల్లో ఊటుకూరు పాఠశాల ఘన విజయం



**రాజంపేట రూరల్, మేజర్‌న్యూస్ :** రాజంపేట మండల స్థాయిలో నిర్వహించిన పాఠశాలల క్రీడా పోటీలలో బాలికల విభాగంలో కబడ్డీ జట్టు, వాలీబాల్ విభాగంలో బాలుర జట్టు అండర్ - 17 విభాగంలో రన్నర్స్‌గా , చర్చ్ క్రీడా విభాగంలో అండర్ 17 లో ధీరజ్ జోన్‌కి సెలెక్ట్ అయ్యి సత్తా చాటారు. ఈ సందర్భంగా హెడ్మాస్టర్ సుహాసిని, పిడి బాల శేఖర్ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు.

# సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్‌పై అవగాహన కార్యక్రమం



**పుల్లంపేట,మేజర్‌న్యూస్:** ప్రజా ఆరోగ్య కేంద్రం పుల్లంపేటలో సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్ స్కీమ్‌పై గురువారం అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య సాధనాలు, మందులు, మెడికల్ బీమా వంటి వాటిపై తగ్గిన రేట్ల గురించి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ "కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా సాధారణ ప్రజలు, ముఖ్యంగా మధ్యతరగతి, పేద వర్గాల వారు ఆరోగ్య సంరక్షణపై చేసే ఖర్చును గణనీయంగా తగ్గించుకోవచ్చు" అని వివరించారు.

పథకం ప్రయోజనాలు:మెడికల్ డివైసెస్: హార్ట్ స్టెంట్లు, స్పెక్టాకిల్స్ వంటి వైద్య సాధనాలపై జీఎస్టీ రేట్లు 12% నుంచి 5% కు, కొన్ని వాటిపై 18% నుంచి కూడా తగ్గించబడ్డాయి.అనేక జీవన రక్షక మందులు, క్యాన్సర్, ఎయిడ్స్ వంటి రోగాల మందులపై జీఎస్టీ రేటు సున్నాగా నిర్ణయించబడింది. మెడికల్ బీమా: ప్రీమియం ఆదాయంపై 18% జీఎస్టీ మాత్రమే వసూలు చేయబడుతుంది. ఇది మునుపటి కంటే తక్కువ.ఈ సదవకాశాన్ని ఉపయోగించుకుని ప్రజలు తమ ఆరోగ్య సంరక్షణ ఖర్చులను తగ్గించుకోవాలని ఆరోగ్య శాఖ అధికారులు తెలియపరిచారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజ హెల్త్ అసిస్టెంట్స్ శరత్ సుబ్బారెడ్డి ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# హ్యాండ్ బాల్ జిల్లా జట్టులో సుండుపల్లె బాలిక

## సెలెక్షన్ల పోటీలలో సత్తా చాటిన పల్లవి



**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** ఉమ్మడి కడప జిల్లా హ్యాండ్ బాల్ జట్టులో సుండుపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి పల్లవి చోటు దక్కించుకుంది. గురువారం వైఎస్సార్ కడప జిల్లా లోని గండి గురుకుల పాఠశాలలో ఎస్ జి ఎఫ్ ఐ అండర్ 19విభాగంలో హ్యాండ్ బాల్ ఉమ్మడి కడప జిల్లా జట్టు ఎంపికలో భాగంగా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలోసుండుపల్లెఉన్నతపాఠశాలకుచెందినపల్లవి,అహనాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లవి హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో జిల్లాలోని ఇతర ప్రాంతాలనుంచి వచ్చిన విద్యార్థులతో పోటా పోటీగా ఆడి తన సత్తా చాటి సెలక్టర్ల దృష్టిలోస్థానం సాధించింది. దీంతో జట్టు ఎంపికలో పల్లవికి సెలెక్టర్లు స్థానం కల్పించినట్లు సుండు పల్లె ఉన్నత పాఠశాల పి డి రాధారాణి తెలిపారు. జిల్లా జట్టుఎంపికలలోఎస్‌జిఎఫ్అండర్19సెక్రటరీచంద్రమోహన్‌రాజు, సెలెక్టర్‌లు రవి,గోవర్ధన్‌రెడ్డీ,బాబు,వివిధపాఠశాలలపిడిలు,విజప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# బీవైఎస్ ఆధ్వర్యంలో కాన్షీరామ్ వర్ధంతి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** బహుజన యువసేన (బీవైఎస్) ఆధ్వర్యంలో కాన్షీరామ్ వర్ధంతిని పురస్కరించుకొని గురువారం మదనపల్లె అంబేడ్కర్ సర్కిల్ వద్ద బహుజన యువసేన (బీవైఎస్) ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్ మాట్లాడుతూ కాన్షీరామ్ సేవలను కొనియాడారు. బహుజనులంతా (ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనారిటీలు) రాజ్యాధికారాన్ని సాధించి,తమ బతుకులను తామే పాలించుకోవాలనే లక్ష్యంతో జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు కాన్షీరామ్ అన్నారు. ఓటు మనది,సీటు మనది అనే నినాదంతో దళితులు, వెనుకబడిన వర్గాలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చి,వారిని ఏకతాటిపైకి నడిపిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. ఆయన చూపిన మార్గంలో నడవడమే మనం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పునీత్ అన్నారు. ఈ కార్యక్రమంలో బహుజన యువసేన నాయకులు,కార్యకర్తలు,పాల్గొని కాన్షీరామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.

# బీఎస్పి కార్యాలయంలో ఘనంగా కాన్షిరామ్ 19వ వర్ధింతి

## – మహనీయుడికి నివాళులర్పించిన ఆ పార్టీ నాయకులు

**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** బహుజనులకు రాజకీయం, రాజ్యాధికారమే బడుగు,బలహీన వర్గాల భవిష్యత్తును అభివృద్ధి బాటలు వేస్తుందన్న బియస్పి పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ 19వ వర్ధంతిని ఘనంగా నిర్వహించి నివాళులర్పించచారు. గురువారం స్థానిక బియస్పి పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ 1984లో బహుజన్ సమాజ్ పార్టీని స్థాపించి,ఎస్సీ,ఎస్టీ,బీసీ,ముస్లిం,క్రిష్టియన్,అగ్రకుల పేదల కోసం ఎన్నో త్యాగలతో కూడిన ఒక రాజకీయ వేదికను మన భావితరాల భవిష్యత్తు కోసం అందించారనిగుర్తుచేశారు. ఆయనత్యాగం భూమి ఉన్నంతకాలం బహుజనుల గుండెల్లోచిరస్థాయిగానిలిచిపోతుందనికితాబునిచ్చారు. అంతటి మహనీయునికి నివాళులర్పించి వారి అశయాలను స్మరించుకుంటూ వాటి సాధన కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శివ,లక్ష్మీపతి,సుదర్శన్ పాల్గొన్నారు.



# నాణ్యమైన ఔషధాలు విక్రయించి ప్రజల మన్ననలు అందుకోవాలి

## – తెలుగుదేశం నేత ఆర్.జె వెంకటేష్ ఆకాంక్ష – అట్టహాసంగా మదీనా లైఫ్ కేర్ మెడికల్స్ ప్రారంభం

**మదనపల్లె మేజర్‌న్యూస్ :** జబ్బులకు తగిన విధంగా నాణ్యమైన ఔషధాలను అందించి ప్రజల మన్ననలు అందుకోవాలని టిడిపి రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్ పేర్కొన్నారు. గురువారం నిమ్మనపల్లి సర్కిల్ నందు మదీనా న్యూ లైఫ్ కేర్ మెడికల్స్ దుకాణాన్ని ఆయన అట్టహాసంగా ప్రారంభించారు. ముందుగా ఆర్.జెకి మెడికల్స్ నిర్వాహకులు కదిరి ఫయాజ్ అలీ ఖాన్,ఎం.రమేష్ పూలమాల శాలువాతో ఘనస్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి ఆర్.జె.వెంకటేష్ మెడికల్ దుకాణాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ప్రజలు యాంత్రిక



జీవనానికి అలవాటు పడి బీపీ,షుగర్,థైరాయిడ్ వంటి జబ్బులు బారిన పడుతున్నారని ఈ జబ్బులకు దీర్ఘకాలికంగా మందులు వాడాల్సి వస్తోందన్నారు. ఆ జబ్బులతోపాటు ఇతర అన్నిరకాల జబ్బులకు మదీనా లైఫ్ కేర్ మెడికల్స్ నందు మందులు అందుబాటులో ఉన్నాయన్నారు. కావున ప్రజలు మదీనా లైఫ్ కేర్ మెడికల్స్ దుకాణాన్ని సంప్రదించి వారికి అవసరమైన మందులు తీసుకొని ఉపశమనం పొందాలన్నారు. అనంతరం మెడికల్స్ యజమాని క్వాలిటీ విత్ రీజనబుల్ ప్రైస్ అనే విధానంతో ప్రజలకు నాణ్యమైన మందులను సరసమైనధరలకేఅందజేస్తామన్నారు. 25 సంవత్సరాలుగా ఫార్మా రంగంలో అనుభవం ఉందని,ఆ అనుభవంతో జబ్బులకు అవసరమైన మోతాదులో మందులు అందించి ప్రజల ఆరో గ్యానికి భరోసా కల్పిస్తామన్నారు. కావున మదీనా లైఫ్ కేర్ మెడికల్స్ ని ఆదరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాంచంద్ర నాయుడు, మహేశ్వర్ రెడ్డి,ఎల్.మాధవ్ నాయుడు, ఎం.హరి, ఎ.రమణ,చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# పీలేరు ప్రైవేట్ ఆసుపత్రుల నిర్వహణపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలి

## టియల్ వెంకటేష్ డిమాండ్

**కేవి పల్లి మేజర్‌న్యూస్ :** పీలేరులో అక్రమ శిశు విక్రయాలను ప్రోత్సహిస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని ప్రవేట్ ఆసుపత్రిల నిరోహణపై గతంలో కూడా ఎన్నో అవకతవకలు జరిగాయని టియల్ వెంకటేష్ అధికారుల దృష్టికి తెచ్చిన ప్రవేట్ ఆసుపత్రుల నిర్వహణపై విచారణ కమిటీలు వచ్చి వారి వద్ద ముడుపులు తీసుకుని తూ తూ మంత్రంగా విచారణ నిర్వహించి నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని చెప్పడం వారికి పరిపాటే ఇలాంటి సంఘటనలు గతంలో అన్ని ప్రవేట్ ఆసుపత్రుల నందు జరిగాయి కాని ఆసుపత్రుల నిర్వహణపై మరియు వైద్యులపై ఎలాంటి చర్యలు లేవు ఇలాంటి సంఘటనలకు పెట్టింది పేరుగా పీలేరు ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణ ఉంది అనడంలో సందేహం లేదు ప్రవేట్ ఆసుపత్రులలో ఎలాంటి సంఘటనలు జరిగినా స్థానిక ప్రభుత్వ వైద్యాధికారులు మేమున్నామంటూ ముందుకు వచ్చి ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులకు అండగా నిలిచి వారిని ప్రోత్సహిస్తున్నారు ఇలాంటి సంఘటనలపై జిల్లా కలెక్టర్ , జిల్లా వైద్య అధికారి దృష్టి సారించి ప్రైవేట్ ఆస్పత్రుల నిర్వహణపై ప్రత్యేకమైన విచారణ బృందాన్ని ఏర్పాటు చేసి వారికి సహకరిస్తున్న ప్రభుత్వ వైద్య ఆరోగ్యశాఖ ఐసీడీఎస్




శాఖలపైవిచారణనిర్వహించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా అధ్యక్షుడు టియల్ ఎల్ వెంకటేష్ డిమాండ్ చేశారు.

# బహుజనుల రాజ్యాధికార దిక్సూచి మాన్యశ్రీ కాన్సీరామ్

## జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు



**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** మాన్యశ్రీ కాన్సీరామ్ 19 వర్ధంతినిపురస్కరించుకొని నేడు పీలేరు పట్టణంలో స్థానిక భారతీయ అంబేద్కర్ సేన కార్యాలయం నందుబాస్‌నాయకులుగుండ్లూరురవీంద్ర ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అన్నమయ్య జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు కాన్సీరామ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి పాలకుంట శ్రీనివాసులు మాట్లాడుతూలి 1934 మార్చి 15వ తేదీన పంజాబ్ రాష్ట్రం రోపాల్ జిల్లా, కావాస్ పూర్ గ్రామంలో హరి సింగ్ , బిసన్ సింగ్ కౌర్ దంపతులకు జన్మించిన మాన్యశ్రీ కాన్సీరామ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం పుట్టిన ఊరును కన్న తల్లిదండ్రులను వదిలి వచ్చి ఉత్తరప్రదేశ్ అది పెద్ద వైశాల్యం కలిగిన రాష్ట్రాన్నిఎంచుకొని బహుజనలకు రాజ్యాధికారాన్ని అందించిన మహ నీయుడు కాన్సీరామ్ అని వీరు కొనియాడారు. అదేవిధంగా ఉన్నత విద్యాభ్యాసం చేసినకాన్సీరామ్‌రక్షణశాఖలో సైంటిస్ట్‌గా పనిచేస్తూ అంబేద్కర్ రాసిన కులం నిర్మూలన పుస్తకాన్ని చదివి దాని ప్రభావంతో తన ఉద్యోగానికి రాజీనామా చేసి తరతరాలుగా బహుజనలను అణిచి వేస్తున్న కుల వివక్షతను ఎదిరించి బహుజన వర్గాలను రాజ్యాధికారం వైపు నడిపించి భారతదేశంలో అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్ కు మొట్టమొదటి దళిత సమాజ వర్గానికి చెందిన మాయావతినిముఖ్యమంత్రిని చేసిన మహనీయుడు బహుజనుల దిక్సూచి ,పీడిత జనులను విముక్తి కోసం బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు తన జీవితం చివరి వరకు కృషి చేసి,ఆయన వారసత్వాన్ని అందిపుచ్చుకుని తన తుది శ్వాస వరకు పోరాడిన యోధుడు మాన్యశ్రీ కాన్సీరామ్ అని ,పీడిత జనులను పాలకులుగా చూడాలనుకున్న బాబా సాహెబ్ అంబేద్కర్ కలలను నిజం చేస్తూ, ఓట్లు మావి– సీట్లు మీవా అని నినదించి పీడిత కులాలకు రాజ్యాధికారాన్ని రుచి చూపించిన వ్యక్తి కాన్షీరామ్ అని ఏ సమాజం నుంచి పుట్టామో ఆ సమాజం రుణం తీర్చుకోవాలని బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను ఉద్యోగులకు బోధిస్తూ 'పే బ్యాక్ టు ది సొసైటీ' అనే నినాదంతో చైతన్యం నింపి భవిష్యత్తు తరాలకు మార్గ నిర్దేశం చేసిన మహనీయుడు కాన్సీరామ్ అని కావున ఇకనైనా బహుజన సిద్ధాంతాన్ని కాన్సీరామ్ మార్గాన్ని ఎంచుకొని బహుజనులు రాజ్యాధికారం వైపు ప్రయాణించాలనివీరుకోరారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు యర్రబల్లి మల్లికార్జున గుండ్లూరు రవీంద్ర, దపెపల్లి ఆనంద, ముల్లంగి గురవయ్య, మూడే రమేష్ నాయక్, తరిగొండ ఆనంద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

## పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాజంపేట ఎస్టేట్‌లో కార్యక్రమానికి హాజరైన వైసిపి నాయకులు



**రైల్వే కోడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** వైసిపి కార్యక్రమములో భాగంగా రాజంపేటలో ఆకేపాడు ఎస్టేట్ నందు వైఎస్ఆర్సిపి రీజనల్ కోఆర్డినేటర్ మాజీ మంత్రి పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆధర్యంలో వైఎస్ఆర్సిపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాజంపేట శాసన సభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి హాజరైన వైస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నియోజకవర్గ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు వారి అనుచరులతో సహా రాజంపేటలో రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథ్ రెడ్డి అన్నమయ్య జిల్లా పరిశీలకులు సురేష్ బాబు మాజీ శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డి చింతల రాంచంద్ర రెడ్డి, రమేష్ రెడ్డి సుగావాసి బాలసుబ్రహ్మణ్యం నిసార్ అహ్మద్‌ఈకార్యక్రమంలోభారీగా పాల్గొన్న కోడూరు మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులుతో పాటు నియోజకవర్గ వైస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులుపాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈకార్యక్రమానికిఉమ్మడిజిల్లా నలుమూలల నుంచి భారీ ఎత్తున వైసీపీ నేతలు కార్యకర్తలు అభిమానులు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# జయచంద్రా రెడ్డికి సంబంధించిన కంకర క్వారీ సీజ్

– ముమ్మర తనిఖీలు చేపట్టిన అధికారులు



**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** అక్రమ మద్యం తయారీలో సస్పెండ్ అయిన తంబళ్లపల్లి నియోజ వర్గం టిడిపి మాజీ ఇంచార్జ్ జయచంద్రా రెడ్డి కంకర క్వారీని గనులు శాఖ అధికారుల బృందం గురువారం తెల్లవారుజామున సీజ్ చేశారు. బి.కొత్తకోట మండలం,తుమ్మలగుంట సమీపం లోని కంకర క్వారీ ఏర్పాటుకు అనుమతులు కోరుతూ జయచంద్రా రెడ్డి బావమరిది గిరిధర్ రెడ్డి పేరిట దరఖాస్తు చేసుకున్నారు.అధికారులు ఆమోదం తెలపకముందే వారి క్వారీ నడుపు తు





న్నట్లు అధికారులు గుర్తించారు.ఇప్పటికే నకిలీ మద్యం తయారీ అంశంలో పార్టీ నుంచి సస్పెండ్ అయిన జయచంద్రా రెడ్డిపై టిడిపి పార్టీ ఆగ్ర హంగా ఉంది.ఈ నేపథ్యంలో అతని కార్యకలా పాలపై దృష్టి సారించింది.నియోజకవర్గంలో ఆయన చేసిన కార్యకలాపాలపై ఆరా తీస్తోంది.

# సప్లై చానల్స్ పూడికలు తొలగించి చెరువులకు నీటిని నింపాలి

– ఎంపిడిఓకి నీటి సంఘం నాయకులు వినతి

**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** సప్లై చానల్స్ పూడికలు తొలగించి చెరువులకు నీటిని నింపాలని నీటి సంఘం అధ్యక్షులు ఎ.రామచంద్ర, ఉపాధ్య క్షులు మద్దేపల్లి శంకరలు ఎంపిడిఓకు గురువారం వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కానుగలకుంటచెరువు,పెద్ద చెరువు, దేగానిపల్లి చెరువు,బయప్పగారి చెరువులకు వచ్చే నీరు గల సప్లై చానల్స్ మొత్తం పూడికలు,చెట్లతో నిండిపోయి ఉన్నాయన్నారు.పైచెరువులకుగాను నీరు వస్తే బి.కొత్తకోట ప్రజల దాహార్తి తీరుతుందన్నారు.ఆ చెరువుల కింద ఉండే రైతులు సాగు నీరు అందుతుందని,భూగర్భ జలాలు నిండి రైతులందరూ పాడిపంటలతో సస్యశ్యామలంగా మారుతాయన్నారు.బడికాయలపల్లి పెద్ద చెరువు, బీరంగి పెద్ద చెరువు నిండిపోయి మరువ పోతు న్నాయి.ఆ మొరువ నీరుపై తెలిపిన చెరువులకు వచ్చేటట్లు చర్యలు తీసుకోవాల న్నారు.రాబోవు రోజుల్లో వర్షాలు వచ్చే సూచనలు ఉన్నాయని, దేగానిపల్లి చెరువు నిండిపోయి మరువ పోతున్న దని ఆ మరువ నీరు పెద్దచెరువు, బయ్యప్పవారి చెరువులకు రాకపోగా హంద్రీ –నీవాలోకి వెళు _న్నాయన్నారు.జెర్రిపోతు కాలువ నుండి కానుగుల కుంటకి వచ్చే నీరు రావడం లేదన్నారు.ఆ కాలువ కూడా పూడిక,చెట్లతో నిండిపోయింది.నీరు సంబ ంధిత అధికారులకు మీరు సమాచారం ఇచ్చి అక్ర మాలకు గురైన సప్లై చానల్స్ గమనించి వాటిని



పూడిక తీసి నీరు అందేలా చేయాలని వారు కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలోని జూనియర్ అసిస్టెంట్ నంద,నగర పంచాయతీ కమిషనర్ జీవి పల్లవి,తహసిల్దార్ బావా జాన్లకు వినతి పత్రం అందజేసినట్లు వారు తెలిపారు.

# కూలీలకు ఉపాధి కల్పిస్తున్న సీతాఫలం పంట

**కేవిపల్లి మేజర్‌న్యూస్ :** పీలేరు నియోజక వర్గంలోని గ్రామీణ ప్రాంతాలలో కూలీలకు సీతా ఫలం పంట ఉపాధి కల్పిస్తున్నది. ఈ పంట ప్రతి సంవత్సరం సెప్టెంబర్ అక్టోబర్ నెలలో మాత్రమే వస్తాయి. వర్షాలు అధికంగా పడితే పంటలు కూడా అధికంగా వస్తాయి. మరి వేరుశనగ టమోటో మామిడి బొప్పాయి పంటల వలే రైతులు సీతాఫలం పంటను పండించారు. వీటి తెగుళ్ళకు , కలుపు తీయుటకు ఎరువులు వేయుటకు కోత కోయుట ఉండదు. గుట్టలలోను కొండలలోను పంట భూముల గెనాల్లోనూ ఈ చెట్లు ఎక్కువగా ఉంటాయి.వీడి పెంపకానికి ప్రత్యేక శ్రద్ధ అవసరం లేదు. పది సంవత్సరాలకు పైబడిన చెట్టుకు సుమారు50నుండి 70 కాయల వరకు ఉంటాయి. పీలేరు నియోజకవర్గంలోని ఆరు మండలాలలో



కొండలు గుట్టలు, వాగులు, వంకలు ఎక్కువగా ఉన్నాయి. కూలి పనులు దొరకని వారు ఉదయమే లేచి పుడకలు తీసుకుని ఆయా ప్రాంతాలకు వెళ్లి కాయలను కోసి మండల కేంద్రాలకు తెచ్చి అమ్ముతుంటారు. నూరు కాయలు ఉన్న ఒక బుట్ట సుమారు 400 నుండి 500 రూపాయల వరకు అమ్ముతుంటారు. ఈ కాయలను కొనుగోలు చేయడానికి బయట ప్రాంతాల నుండి వచ్చి కొనుగోలు చేసి వాటిని మాగబెట్టి రెట్టింపు ధరలకు అమ్ముతుంటారు. సుమారు 2000 మందికి రెండు నెలలపాటుఉపాధి ఉంటుంది. సీతాఫలం కాయలు కల్తీ లేని ఆరోగ్యానికి చాలా మంచిదని వైద్యులు చెబుతున్నారు. చిన్న బిడ్డల నుండి వృద్ధుల వరకు అతి ప్రీతిగా వీటిని తింటారు. దగ్గు జ్వరము జలుబు రాదని అన్ని విటమిన్లు సీతాఫలంలో ఉండడంతో అందరూ ఇష్టంగా తింటూ ఉంటారు. ఆపిల్ పండు కంటే ఎంతో బలమైన పౌష్టికాహారం ఉంటుంది. ముఖ్యంగా జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుందని గ్రామస్తులు ఆయా ప్రాంతాలలో ఈ సీతాఫలం కాయలను కోసుకొని వారి బంధువుల ఇండ్లకు కూడా తీసుకుని వెళుతుంటారు.

# క్రైస్తవుల సమస్యలను పరిష్కారానికి చొరవ చూపండి

– వర్ల రామయ్య,అమ్మలపూడి శేఖర్లకు బోనాసి జాన్ బాబు వినతి

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం నందు గురువారం తెలుగు దేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు మరియు పార్టీ అనుబంధ కమిటీల ఎన్నికల చైర్మన్ వర్ల రామ య్యను మదనపల్లి క్రైస్తవ విభాగం నాయకులు, మాజీ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి బోనాసి జాన్ బాబు మర్యాదపూర్వకంగా కలిశారు.అలాగే ఆయనకు శాలువ కప్పి,పుష్పగుచ్చం అందించి సన్మానించారు.అలాగే ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ ఎండి డాక్టర్ అమ్మలపూడి శేఖరును మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. వారికి పుష్పగుచ్చం అందజేశారు.క్రైస్తవుల సమ స్యలను వారి దృష్టికి తీసుకెళ్లి వాటిపై సానుకూ లంగా స్పందిస్తూ పరిష్కారం చేయాలని కోరారు.ఈ సందర్భంగా జాన్ బాబు మాట్లాడుతూ క్రైస్తవులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వర్ల రామయ్య దృష్టి తీసుకువెళ్లడం జరిగిందని తెలిపారు.మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సహాయ, సహకారాలతో క్రైస్త వులు అన్నివిధాల అభివృద్ధికి నోచుకోవడం జరుగుతోందని తెలిపారు.ముఖ్యంగా పాస్టర్లకు గౌరవ వేతనం విడుదల చేయాలని ,క్రైస్తవులకు సమాధుల తోటలకు స్థలాలను కేటాయించాలని అభ్యర్థించారు.అదేక్రమంలో చర్చిల నిర్మాణాలకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించే విధంగా సహకరించాలని,పవిత్ర ఎరుషలేము యాత్రకు వెళ్లే క్రైస్తవులకు ప్రభుత్వం ఏర్పాట్లు చేయాలని కోరారు.ముఖ్యంగా తెలుగుదేశం పార్టీ అనుబంధ విభాగాలలో క్రైస్తవులకు తగిన ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని విన్నవిం చారు. తెలుగుదేశంపార్టీకి,కూటమి ప్రభుత్వానికి క్రైస్తవు లను చేరువ చేయడానికి మదనపల్లి నియోజక



వర్గంలో గట్టిప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో క్రైస్తవులకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ,కూటమి ప్రభుత్వంలో జరుగుతున్న ప్రయోజనాలను తెలియజేస్తు అవగాహన పెంచు తున్నట్లు చెప్పారు.కాగా తమ అభ్యర్ధనపైన వర్ల రామయ్య సానుకులంగా స్పందిస్తూ క్రైస్తవ విభాగంలో సమస్యలను ప్రభుత్వము మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కా రానికి కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొ న్నారు.అదేవిధంగా క్రైస్తవ అనుబంధ కమిటీల నియామకాలలోను పార్టీ విధేయులకే ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని చెప్పారన్నారు.

# ఆలయాల అభివృద్ధికి కృషి

జిల్లా ఎండోమెంట్ అధికారి విశ్వనాథం



**సుండుపల్లె మేజర్ న్యూస్ :** దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తానని జిల్లా దేవాదాయ శాఖ అధికారి విశ్వనాథం తెలుపారు.గురువారం సుండుపల్లె లోని శివాలయం, తిమ్మసముద్రం చంద్రమౌళీశ్వర స్వామి,ఏపూరి అమ్మవారి ఆలయం,చింతలయ్య గారిపల్లె ప్రసన్న సిద్దేశ్వర స్వామి,రాగిమాను బిడికి, శంకరనాథ స్వామి, ముడుంపాడు కురవపల్లెలో పునఃర్ నిర్మాణంలో వున్న మల్లిఖార్జున స్వామి ఆలయం, మంచాలమ్మ దేవాలయం, ముడుంపాడు మంచాలమ్మ, ఆరోగ్య పురం వెంకటేశ్వర స్వామిదేవాలయం,చిన్న బిడికి శ్రీ రామ్ బాలాజీ స్వామి దేవాలయం,పెదినేని కాల్వ కస్తూరమ్మ,మడితాడు చిన్నక్కమ్మ,పెద్దక్కమ్మ ఆలయాలను సందర్శించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.ఇందులో భాగంగా దేవాలలో జరుగుతున్న పూజలు,దూప దీప నైవేద్యాల పై ఆలయ అర్చకులను ఆరా తీశారు. సుండుపల్లె శివాల యంలో ఇటీవల వర్షాలకు కూలిన ప్రహరీ నిర్మాణం, విరూపాక్ష, చెన్నకేశవ స్వామి ఆలయాల నూతన ధ్వజ స్థంబాల ఏర్పాటుకు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు విన్నవించారు.దీంతో దెబ్బతిన్న,కూలిన ప్రహరీ గోడలను పరిశీలించారు. వీటికి అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలలో ఆలయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. ఆలయాల పరిశీలనలో నారాయణ స్వామి పాల్గొన్నారు.

# తగ్గిన జీఎస్టీ పై అవగాహన ఉండాలి

– డివిజనల్ వైద్యాధికారి డాక్టర్ శేఖర్



**రాజంపేట మేజర్‌న్యూస్ :** ప్రజలందరూ మందులపై తగ్గిన జీఎస్టి ని తెలుసుకునిఉండాలనిరాజంపేటడివిజనల్ వైద్యాధికారి డాక్టర్ శేఖర్ చెప్పారు. రాజంపేట పట్టణం ఈడిగ పాలెం వీధి లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్లో గురువారం నిర్వహించిన సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అనే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఆరోగ్యానికి సంబం ధించినమందులపై జీఎస్టి భారీగా తగ్గించారని, దీనిని అందరూ గుర్తించాలని వివరించారు మందుల షాపుల్లో ఎవరైనా ఎక్కువ జీఎస్టీని వసూలు చేస్తే వెంటనే ప్రశ్నించాలని చెప్పారు. జీఎస్టీ ఎక్కువ వేస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఆ వెంటనే జీఎస్టీ ఎక్కువ వసూలు చేసే షాపులపై చర్యతీసుకుంటారనితెలిపారు.తీవ్ర అనారోగ్యానికి సంబంధించిన మందులపై కేంద్ర ప్రభుత్వం జీరో శాతం జీఎస్టీ ని పెట్టిందని, అటువంటి మందులకు అసలు జీఎస్టీ చెల్లించవలసిన అవసరం లేదని తెలిపారు. ప్రజలందరూ ఆరోగ్యవంతులుగాఉండాలని దృఢ సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం మందులపై భారీగా జీఎస్టీ ని తగ్గించిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, స్టాప్‌నర్సులు,ఏఎన్ఎంలు,ఆశాకార్యకర్తలు, పేషెంట్లు తదితరులు పాల్గొన్నారు



# బెల్ట్ షాప్ పైకేసు నమోదు

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని రాచమ వాండ్లపల్లి లో బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు తనిఖీలు నిర్వహించి జయన్న అనే వ్యక్తి దగ్గర నుండి 15 మద్యం బాటిల్లను స్వాధీనం చేసుకున్నట్లుఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు అలాగే పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించామని జయన్న పై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలియజేశారు

# చమర్తిని మర్యాదపూర్వకంగా కలసిన సహకార బ్యాంక్ నూతన కమిటీ



## పెదవీడు,మట్లి గ్రామాలకు చెందిన సహకార బ్యాంక్ నూతనంగా ఎన్నికైన ఛైర్మన్లు,డైరెక్టర్లు

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** బుధవారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు వీరబల్లి మండలానికి చెందిన పెదవీడు సహకార బ్యాంక్ ప్రెసిడెంట్ రఘునాధ మరియు డైరెక్టర్లు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు సురేందర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుని మర్యాదపూర్వకంగా కలిసి పెదవీడు సహకార సంఘం సొసైటీ మరియు తెలుగు తమ్ముళ్లు ఘనంగా సన్మానించారు.వీరబల్లి మండలం మట్లి సహకార బ్యాంకుకు నూతనంగా ఎన్నికైన ఛైర్మన్ నాగరాజు నాయుడు మరియు డైరెక్టర్లు రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ని మర్యాదపూర్వకంగా కలసి మట్లి సహకార సంఘం సొసైటీ సభ్యులు గజమాలతో సన్మానించారు.అనంతరం పెదవీడు మరియు మట్లి సహకార సంఘాలకు నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ వీరబల్లి మండల సహకార సంఘాల్లో కూటమి ప్రభుత్వంలో రైతు సోదరులకు అందుబాటులో ఉంటూ చమర్తి ఆశయాల మేరకు సొసైటీ అభివృద్ధికి నిరంతరం వారి ఆశయ సాధన కోసం పాటుపడతామని తెలియజేస్తూ మాకు సహాయ సహకారాలు అందించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజుకి ముఖ్యంగా ధన్యవాదాలు తెలపడం జరిగినది. ఈ కార్యక్రమంలో వీరబల్లి టిడిపి మండల అధ్యక్షుడు, పెద్ద వీడు మరియు మట్లి గ్రామ పంచాయతీలకు చెందిన తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# చమర్తిని సన్మానించిన రాజంపేట మన్నూరు పిఏసిఎస్ త్రిసభ్య కమిటీ



**రాజంపేట, మేజర్‌న్యూస్ :** రాజంపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి చమర్తి జగన్మోహన్ రాజుని మన్నూరు పిఏసిఎస్ త్రిసభ్య కమిటీ సభ్యులుమర్యాదపూర్వకంగాకలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు ఈ అవకాశం కల్పించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఐటీ,విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కి, రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజుకిధన్యవాదాలుతెలియజేశారు.తదనంతరం,టీడీపీ నియోజకవర్గ కార్యాలయంలోచమర్తిజగన్మోహన్‌రాజునిదుశ్యాలవాతోసత్కరించారు.ఈ కార్యక్రమంలో మన్నూరు పిఏసిఎస్ ఛైర్మన్ ముల్లగూరి సుబ్రమణ్యం నాయుడు, డైరెక్టర్ సింగన పరుశురాం, డైరెక్టర్ బండారు రెడ్డి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అధినేత మాటే మా బాట



## పార్టీ బలోపేతానికి కట్టుబడి ఉంటాం — జనసేన నాయకులు మాదాసు నరసింహ

**చిట్వేలి,మేజర్‌న్యూస్ :** అధినేత మాటే మా బాట ఆయన నాయకత్వంలో ఆయన పాటలు తూచా తప్పకుండా అడుగులు వేస్తామని పార్టీ బలోపేతానికి మండలంలో ఎనలేని కృషి చేస్తామని మా బాధ్యతగా పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తామని చిట్వేలి మండల జనసేన పార్టీ నాయకులు మాదాసు నరసింహ ,వెల్లడించారు. గురువారం, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ పుట్టినప్పటి నుండి జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బాటలోనే నడుస్తున్నామని మండలంలో ఆయన పాటే మాటగా పార్టీని ముందుకు తీసుకువెళ్తామన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తామన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో మా దృష్టికి వచ్చిన ప్రజా సమస్యలపై స్పందిస్తామన్నారు. ప్రజల అభివృద్ధి ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యులైన జనసేన పార్టీ ప్రజల తరపున ఎప్పుడు నిలిచి ఉంటుందని ఆయన తెలియజేశారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి ఒక్కరిని పార్టీ అధినాయకత్వం కచ్చితంగా గుర్తిస్తుందని ఆయన గుర్తు చేశారు. రాష్ట్రంలో జనసేన పార్టీకి ఆదరణ పెరిగింది అనడానికి కూటమి ప్రభుత్వమే నిదర్శనం అన్నారు. జన సైనికులతో వీర మహిళలతో కలిసి ప్రజలను అభివృద్ధి వైపు తీసుకు వెళ్లేందుకు ప్రభుత్వ ఫలాలు ప్రజలకు అందే విషయంలో ప్రత్యేక చొరవ చూపుతామన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి ఒక్కరు పార్టీలో భాగస్వామ్యమై పనిచేసినప్పుడే ప్రజల నుండి ఆదరణ లభిస్తుందని గుర్తు చేశారు. అధినేత మాటే మాకు శిరోధార్యం అని ఆయన వెల్లడించారు. రాబోవు రోజుల్లో మండలంలో జనసేన పార్టీ బలోపేతానికి రూపకల్పన సిద్ధం చేయడానికి అన్ని విధాల జనసైనికుల సహకారం కూడా తీసుకుంటామని తెలియజేశారు. రైల్వే కోడూరు జనసేన పార్టీ ఎమ్మెల్యే సూచనలు విధి విధానాలు పార్టీ పట్ల చేపట్టవలసిన పనులు ఆయన నుండి తీసుకొని పార్టీని మండలంలో బలోపేతం చేసే విధంగా ఎమ్మెల్యే సహకారంతో ముందుకు వెళ్తామన్నారు.

# సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్‌తో ప్రతి ఒక్కరికి లబ్ధి



**ములకలచెరువు, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండల కేంద్రంలో గురువారం సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్ పై ప్రతి ఒక్కరు అవగాహన పొంది లబ్ధి పొందాలని ఎంపీడీవో బాపూజీ పట్నాయక్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికల్ ఆఫీసర్ తేజస్వి ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గత నెల 22వ తేదీన ప్రభుత్వం జీఎస్టీ పై రాయితీ ప్రకటించిందని రాయితీ ప్రకటించిన వస్తువులను ఆయన విశదీకరించారు. అనంతరం సూపర్ జీఎస్టీ పై ఇంటింటా కరపత్రాలు పంచుతూ పురవీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, మాజీ జడ్పిటిసి రామచంద్ర, అల్లావుద్దీన్,ఈఓఆర్డి ఈశ్వర్ రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసరావు, చంద్రమోహన్, కృష్ణా నాయక్, హెడ్నర్స్ గ్లోరీ, ఆసుపత్రి సిబ్బంది, ఆశ కార్యకర్తలు, రోగులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతాం

## ఎంపీపీ రాజమ్మ ఎంపీడీవో సుధాకర్ రెడ్డి

**సుండుపల్లి మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయం నందు మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ రాజమ్మ అధ్యక్షతన ఎంపీడీవో సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్యులకు ఊరట కలిగించే విధంగా జిఎస్టి శాతాన్ని తగ్గించడంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపిందని జీఎస్టీ ద్వారా తగ్గిన రేట్లు సామాన్యులు ఊరట కలిగించే విధంగా ఉన్నాయని ఈ జీఎస్టీ రేట్లపై మండల ప్రజలకుతెలిసేలాఅధికారులుసర్పంచులు ఎంపీటీసీలు చొరవ చూపాలని, తగ్గిన జిఎస్టి రేట్లతో ఉన్నపత్రాలనుఅందించి అవగాహన కల్పించారు. అనంతరంమండలపరిధిలో ఏ గ్రామంలో అయినా తాగునీటి సమస్య గాని, శాంటేషన్ సమస్య గాని ఉన్న నీటిపారుదల ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గాని, ఎండిఓ కార్యాలయం నందు కూడా ఇరాదు చేయవచ్చునని తెలియ జేశారు. అనంతరం ఎంపీపీ రాజమ్మ మాట్లాడు తూ మండల పరిధిలోని గ్రామాల్లో సమస్యలు మండల స్థాయి అధికారులకు తెలిసేలా క్రింది స్థాయి అధికారులు వ్యవహరించాలని ప్రజల వద్ద కూడా ఫిర్యాదులు తీసుకొని సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని తెలిపారు. అనంతరం మండల స్పెషల్ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలోఉన్న సమస్యలు గానీ, విద్యుత్ రంగంలో ఉన్న సమస్యలు, ఇతర శాఖలలో ఉన్న సమస్యలు ను, గ్రామ సర్పంచుల ద్వారా గాని, ఎంపీటీసీల ద్వారా గాని సమస్యలను తెలుసుకొని ప్రజలకు న్యాయం జరిగేలా మండల స్థాయి అధికారులు వ్యవహరించాలని అన్నారు.అనంతరం వ్యవసాయ అధికారిమాట్లాడుతూమహబూబ్‌బాషా మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 315 హెక్టార్లో సాగుగాను 293 హెక్టార్ల భూమిలో వివిధ రకాలైన పంటలను రైతులు పండిస్తున్నారని అలాగే 48345 రైతులకు ఆర్బికే సెంటర్లలో 54 శాతం మంది రైతులకు ఈ కేవైసీ చేసినట్లు తెలియజేశారు.

**ఎంపీడీవో సుధాకర్ రెడ్డిపై ధ్వజమెత్తిన వైస్ ఎంపీపీ రెడ్డమ్మ**

మండల పరిషత్ నిధులను మండల ఎంపీటీసీల చొరవతో కాకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తూ నచ్చినవారికి నిధులు కేటాయించడం ఎంతవరకు




సభవు అని సర్వసభ్య సమావేశం సాక్షిగా వైస్ ఎంపీపీ రెడ్డమ్మ ఎంపీడీవో సుధాకర్ రెడ్డిని ప్రశ్నించారు. గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో మండల ఎంపీటీసీలకు 3 లక్షల రూపాయలు నిధులు కేటాయించడం ఎంతవరకు న్యాయమని ఇతర వ్యక్తులకు లక్షల రూపాయలను నిధులు కేటాయిస్తూ మండలంలోని ఎంపీటీసీలకు ఎంపీడీవో అన్యాయం చేస్తున్నాడని ఆవేదనను వ్యక్తం చేశారు. అంతేకాకుండా పలు గ్రామాలలో పంచాయతీ నిధులు కూడా పక్కదారి పడుతున్నాయని ఆ నిధులు పక్కదారి పడకుండా చూడాల్సిన మండల అభివృద్ధి అధికారి నాకెందుకులే అని వ్యవహరించడం అధికారి నిర్లక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల విద్యార్థులకు అతిథి భోజనం ఏర్పాటు

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లెమండలంమానవతా డైరెక్టర్ రవీంద్ర నాథ్‌రెడ్డిమనవడుపుట్టినరోజుసందర్భంగా మండల ప్రాథమిక పాఠశాలటి సుండుపల్లిలోదాదాపు 120 మంది విద్యార్థులకు, మానవత కమిటీ సభ్యులకు చికెన్‌తోకూడినచక్కనితిథిభోజనాన్నిఏర్పాటుచేయడం జరిగింది రవి మనవడికి ఆ భగవంతుడు ఆయురారోగ్య ఐశ్వర్యాలు కలగజేయాలని ఆశీర్వదించారు.

